# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

26.8.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 76 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









## దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం

.. వివరాలు 2లో

## దర్యాప్తునకు సహకరించండి

ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

.. వివరాలు 2లో



## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు

రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల

.. వివరాలు 3లో

స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# ఓయూను మారుద్దాం

తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు

## మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే



- ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సీఎం రేవంత్

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు..

**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కో దండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నా రు. సోమవారం ఉస్మానియా

మిగతా 2 లో

## కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

02



## మోసం చేయడంలో ఇద్దరూ ఒక్కటే!

- ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ, రేవంత్
- పెద్ద మోదీ, చిన్న మోదీ అంటూ ఎద్దేవా
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సీఎం
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విమర్శలు

**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో 15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శిం చారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు.

మిగతా 2 లో

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్
- సీఎం ఓయూ పర్యటనపై హరీశ్ రావు విమర్శలు



03



04

## రేవ్ పార్టీ భగ్నం

- పట్టుబడ్డ వారిలో రాజమండ్రి డిప్యూటి తహసిల్దార్

మరో రేవ్ పార్టీని ఈగల్ టీమ్.. గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్ పార్టీ భగ్నం చేశారు. ఈ కేసులో మరో నిందితుడు మణిదీప్ డిప్యూటీ తహసిల్దార్‌గా పని చేస్తున్నాడు.

## బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

- రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు

03



రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. 10మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు.. మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్‌పై సెటైర్ వేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్‌కు శిక్ష తప్పదని హెచ్చరించారు.

## ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు

బహ్రెయి న్‌లో కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు. ఆహార భద్రతా ప్రమాణాలను గల్ఫ్ దేశాలన్ని ఖచ్చితం గా పాటిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాయి. అయినా కొందరు వ్యాపారస్థు లు అక్రమాలకు పాల్పడుతుంటారు.

04



- తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు
- శిక్షపడ్డవారిలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు



జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్యంపై

## రాద్ధాంతం వద్దు

అనారోగ్య కారణాలతో రాజీనామా చేశారు

విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా

04



## భారీ వర్షాలకు తావి నదికి వరదలు

పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్

ఉద్రిక్త పరిస్థితుల వేళ కీలక పరిణామం

# దర్యాప్తునకు సహకరించండి

## ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

# గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్, ఆగస్టు 25:** దేశంలోని ఐఐటీ-లు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల పక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించన్నట్లు- ఐఐటీ- గువాహటి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రు-సుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

# ఏసీబీకి చిక్కిన వ్యవసాయాధికారి

## రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 25 :** కొత్తగూడెం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీకి అడ్డంగా దొరికారు. లక్ష్మీదేవి పల్లి మండలం బంగారు చిలక గ్రామంలోని ఫర్టిలైజర్ షాప్ యజమాని నుంచి యూరియా అమ్మకాల కోసం షోకాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపసంహరించుకునేందుకు రూ. 50 వేల లంచం డిమాండ్ చేయగా... రూ.25వేలు తన కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీడి ఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏసీబీ డీఎస్పీ వై రమేష్ .. కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడిఏ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడీఏ నరసింహారావు ఫెర్టిలైజర్ షాపు యజమాని వద్ద 25 వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారు చెలక గ్రామంలో యూరియా అమ్మకాలు చేస్తున్న ఫెర్టిలైజర్ షాప్ దగ్గరకు ఏడిఏ నరసింహారావు వెళ్లారు. షాపు వారిని సంబంధిత కాగితాలు తీసుకొని ఏడీఏ ఆఫీస్ కు రావలసిందిగా ఆదేశించారు. షాపు ఓనరు కాగితాలు తీసుకొని అగ్రికల్చర్ ఆఫీస్ కు రాగా మీ దగ్గర ఫార్మ్ లేదని, ఇన్ వాయిస్ ప్రాపర్ గా లేదని రూ. 50 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లంచం ఇచ్చుకోలేమని బతిమిలాడినప్పటికీ ఇవ్వకపోతే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని బెదిరించడంతో ఏసీబీని ఆశ్రయించాడు.

# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

## యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ సమే రైనాతో పాటు ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు గటట్‌ఇ హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ మనోభావాలను దెబ్బతీ యడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగుల సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమే రైనాతో పాటు- విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సొనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీ-షన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

# స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా ఓయూను మారుద్దాం

మొదటి పేజీ తరువాయి



యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందిస్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా.. పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు వర్సిటీలో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలప నివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్‌పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

## సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు

## బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్



**హైదరాబాద్, ఆగస్టు 25:** ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం

## సమాచారశాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక



**హైదరాబాద్,ఆగస్ట్25 :** పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణ లో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంభందాల శాఖ స్పెషల్ కమీషనర్ సిహెచ్ ప్రియాంక కోరారు. సోమవారం సమాచార శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమీషనర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, ఈఒఊ రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# సిఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం

**హైదరాబాద్,ఆగస్ట్25:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ అడ్‌హక్ కమిటీ సభ్యులు కలిసారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి-2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్‌హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేయండలో ఇద్దరూ ఒక్కటే!

మొదటి పేజీ తరువాయి



బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని, ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టుబడులు, పరిశ్రమలు, విభజన హామీలు అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టుకున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 26 ఆగస్టు 2025 కరీంనగర్


# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్
- సీఎం ఓయూ పర్యటనపై హరీశ్ రావు విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 25:** సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ– పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ–కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టు–కున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు– తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

# బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

**రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం ● పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు**



**కరీంనగర్,ఆగస్ట్25:** రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్‌లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్‌పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్‌కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు– తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

# అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

**మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు**

**హైదరాబాద్,ఆగస్ట్25 :** అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు– చేసుకున్నట్లు– పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ క్రమంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవారి కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.






# యూరియ కోసం పడిగాపులు

**నల్గొండ, ఆగస్ట్ 25:** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గత పక్షం రోజులుగా ఇదే పరిస్తితి ఉంది. దీంతో రైతులు మండిపడుతున్నారు. పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. త్రిపురాంతకం, శాలిగౌరారం పీఏసీఎస్‌ల వద్ద క్యూలైన్లలో ఆధార్ కార్డులు, చెప్పులుపెట్టి నిరీక్షిస్తున్నారు. మరోవైపు సూర్యాపేట జిల్లా అనంతగిరిలో ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూ కట్టారు. పలు కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పహారా కాస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందేలా చర్యలు చేపడుతున్నారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

**కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు**

**రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల**



**హైదరాబాద్,ఆగస్ట్25 :** తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్టానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎఈర లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు– ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు– బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవర–కై–నా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

# ఢిల్లీ చేరుకున్న సీఎం, మంత్రులు

**బీసీ బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ**

**రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటి సిఎం మల్లు భట్టి క్రమార్క, పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరులు ఢిల్లీ చేరుకున్నారు. బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చించనున్నారు. అలాగే సీనియర్ లాయర్, ఎంపి అభిషేక్ సింఘ్వి, జస్టిస్ సుదర్శ న్ రెడ్డిలతో చర్చిస్తారు. అలాగే మంగళవారం బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ర్యాలీలో సిఎం తదితర మంత్రులు పాల్గొంటారు. ఇకపోతే వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసులో ఇంప్లీడ్ కానుందని సమాచారం. రాష్ట్రపతి గవర్నర్‌కు పంపిన బిల్లుల ఆమోదంపై రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఆరు నెలల క్రితం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దానిని గవర్నర్‌కు పంపగా.. ఆయన కేంద్ర హోంశాఖ ద్వారా రాష్ట్రపతికి పంపారు. తమిళనాడు, కేరళ కేసుల్లో తెలంగాణ కూడా ఇంప్లీడ్ కావాలని బా విస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టుద్వారా కేంద్రపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయ నిపుణులతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపిక చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు ఢిల్లీ వెళ్లారు. ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఈ మంత్రులకు పర్సనల్ గా కాల్ చేసి ఢిల్లీకి రావాలని కోరారు.

# విఠల్ బాయ్ పటేల్ వారసత్వాన్ని కొనసాగించాలి

**గడ్డం ప్రసాద్ కుమార్**




**న్యూ ఢిల్లీ, ఆగస్టు 25 :** మొదటి స్పీకర్ విఠల్ బాయ్ పటేల్ వారసత్వాన్ని కొనసాగించాలని తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. 1925లో భారతదేశ సెంట్రల్ లేజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్ గా ఎన్నికైన మొదటి భారతీయుడు విఠల్ బాయి పటేల్ సంస్మరణ సందర్భంగా ఢిల్లీ అసెంబ్లీలో జరుగుతున్న రెండు రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశ లేజిస్లేటివ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేరు విఠల్ బాయి పటేల్ అని అన్నారు. గుజరాత్ లోని నడియాడ్ లో1873 లో జన్మించిన విఠల్ బాయి పటేల్ గారు న్యాయవాద వృత్తిలో కొనసాగి, తదుపరి భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. విఠల్ బాయి స్పీకర్ గా ఉన్నప్పుడే 1929 లో భగత్ సింగ్, భటెకేశ్వర్ దత్ వలస పాలనను వ్యతిరేఖిస్తూ సెంట్రల్ అసెంబ్లీలో బాంబులు విసిరిన సంఘటన జరిగిందని గుర్తు చేశారు. ఆ సమయంలో చైర్ లో ఉన్న విఠల్ బాయి పటేల్, సభ్యులు ఆందోళనకు గురవ్వకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరించారన్నారు. తన నిర్ణయాలను తెలియజేయడంలో విఠల్ బాయి పటేల్ నిక్కచ్చిగా వ్యవహరించేవారని, ప్రపంచ దేశాల నాయకులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు మద్దతుగా బోస్–పటేల్ మేనిఫేస్టోను ధైర్యంగా ఆవిష్కరించారన్నారు. రాష్ట్రాల శాసన సభాపతులగా విఠల్ బాయి పటేల్ ఘనమైన వారసత్వాన్ని, విలువలను మనం కొనసాగించాలని, విఠల్ బాయిని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రజస్వామ్య పద్ధతిలో ప్రజల సంక్షమానికి అనుగుణంగా పనిచేస్తున్నదన్నారు. అధికార పక్షంతో పాటుగా ప్రతిపక్షాల సభ్యులు కూడా స్వేచ్ఛగా మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తున్నామని, విఠల్ బాయికి ఘనంగా నివాళులర్పిస్తూ వారి బాటలో మనమందరం పునరంకితం అవ్వాలని కోరుకుంటున్నాన్నారు.

# పురోహితుడికి సైబర్‌నేరగాళ్ల కుచ్చుటోపీ

**పూజల పేరిట రూ.6లక్షలు మాయం**





**హైదరాబాద్, ఆగస్ట్ 25:** సైబర్ నేరాలపై ఎంత అవగాహన కల్పిస్తున్న ఎవరో ఒకరు ఆ ఉచ్చులో చిక్కుకుంటూనే ఉన్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో బ్యాంకింగ్‌కి సంబంధించిన వివరాలను వెల్లడించవద్దని పదే పదే చెబుతున్నా.. ఆ మాట పెడచెవిన పెట్టి సైబర్ నేరగాళ్ల కాటుకు బలి అవుతున్నారు. తాజాగా నగరానికి చెందిన ఓ పురోహితుడికి సైబర్ నేరగాళ్లు కుచ్చుటోపీ పెట్టారు. పాతబస్తీ పురానాపూల్‌కి చెందిన పురోహితుడిని పూజ పేరుతో కేటుగాళ్లు రూ.6 లక్షలు కాజేశారు. సికింద్రాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి కాల్ చేస్తున్నామని.. కల్నల్ సర్ ఆరోగ్యం బాగోలేదని చెప్పారు. 11 రోజుల పూజ కోసం 21 మంది పురోహితులు కావాలని నమ్మబలికారు. అడ్వాన్స్ కింద మూడు లక్షలు చెల్లిస్తామని కూడా చెప్పారు. తొలుత రూ.10 పంపి.. ఆ తర్వాత వీడియో కాల్ చేసి మిగితా డబ్బు పంపిస్తామని కార్డు, పిన్ వివరాలు తెలుసుకున్నారు. దాంతో విడతల వారిగా రూ.5.99 లక్షలు నేరగాళ్లుకాజేశారు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు 1930కు కాల్ చేసి జరిగింది చెప్పాడు. దీనిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..




సంపాదకీయం



# ఆర్థిక దివాళాపై ఎన్నాళ్లీ మౌనం!

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడం ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీ వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు. దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా.. ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అ యితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమ ని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్ధతకు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకు పోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు.

ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అ న్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఏపిలో అయితే దానకర్ణు డిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్ట డం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఏపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడి గా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తిం చాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనై నా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందే రాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

# జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

- విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా
- అనారోగ్య కారణాలతో ఆయన రాజీనామా చేశారు
- దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమిత్ షా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు

## తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు

## శిక్షపడ్డవారిలో నిజామబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు



**నిజామాబాద్, ఆగస్ట్ 25:** బ్రహ్రెయిన్‌లో కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు. ఆహార భద్రతా ప్రమాణాలను గల్ఫ్ దేశాలన్ని ఖచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాయి. అయినా కొందరు వ్యాపారస్థులు అక్రమాలకు పాల్పడుతుంటారు. ఆ అక్రమాలు వెలుగులోకి వచ్చినపుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. అరబ్బు దేశానికి పని చేయడానికి వచ్చిన ఓ పంజాబ్ యువకుడు తను పని చేస్తున్న సంస్థలోని లొసుగులపై ఫిర్యాదు చేశాడు. దాంతో తెలుగువారితో సహా మరో 19 మంది జైలు పాలయ్యారు. బహ్రెయిన్ లోని ఒక ప్రముఖ ఆహార సామాగ్రి సరఫరా సంస్థలో పని చేస్తున్న తెలుగు వారితో సహా మొత్తం 19 మంది భారతీయులు ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై రెండేళ్ల జైలు శిక్షను అనుభవించనున్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల జిల్లాలకు చెందిన ఒక్కొకరు చొప్పున మొత్తం అయిదుగురు తెలంగాణ ప్రవాసీయులకు బహ్రెయిన్ హైకోర్టు రెండేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఒక యువకుడు కొద్ది కాలం క్రితం బహ్రెయిన్ లోని సదరు ఆహార సంస్థలో కార్మికుడిగా పని చేయడానికి వచ్చాడు. అయితే తాను ఆశించిన పని లభించకపోవడంతో ఆగ్రహం పెంచుకున్నాడు. ఆహార గిడ్డంగిలో ఆహార ప్యాకెట్లపై గడువు ముగింపు తేదీలను మారుస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వీడియో రికార్డింగ్ చేసి నేరుగా బహ్రెయిన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు, వాణిజ్య, ఆరోగ్య శాఖ అధికారులు గిడ్డంగులపై దాడులు చేసి గడువు ముగిసిన 14 వేల వివిధ ఆహార ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 29 మందిని అరెస్ట్ చేసారు. విచారణ అనంతరం, ఏడుగురు భారతీయులను విడుదల చేశారు. స్థానికులయిన యాజమానులతో పాటు- మొత్తం 19 మంది భారతీయులకు జైలు శిక్షలు విధించారు. హై కోర్టుకు అప్పీలుకు వెళ్లినా ఫలితం లేకపోయింది. కాగా, తమ వలన కష్టాలు ఎదుర్కొంటు-న్న భారతీయ కార్మికులకు వీలయినంతగా సహాయం చేసేందుకు సదరు సంస్థ సిద్ధమైంది. స్వదేశంలోని వీరి కుటు-ంబాలకు కూడా ప్రతి నెలా ఆర్థిక సహాయం చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నట్లు- సమాచారం. రెండేళ్ల జైలు శిక్ష అనంతరం ఈ కార్మికులను దేశం నుంచి బహిష్కరించాలని న్యాయస్థానం తీర్పునిచ్చింది.

# భారీ వర్షాలకు తావి నదికి వరదలు

## పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని తావి నది ఉప్పొంగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే జరిగితే పాకిస్థాన్‌లో వరదలు సంభవించే ముప్పు ఉంది. దీంతో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ పాక్ అధికారులకు దీనిపై సమాచారం ఇచ్చినట్లు ఆ దేశంలోని జియో న్యూస్, దిన్యూస్ ఇంటర్నేషనల్ వంటి మీడియాల్లో కథనాలు వచ్చాయి. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. వరదలపై దాయాదిని న్యూదిల్లీ అలర్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని మీడియా కథనాలను ఉటంకిస్తూ ..ఇరు దేశాల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిచిపోయినప్పటికీ.. వరదలపై పాక్ ను భారత్ అప్రమత్తం చేసి మానవత్వాన్ని చాటుకుంది. అంతకుముందు ఇలాంటి సమాచారాన్ని సింధూ నది జలాల ఒప్పంద కమిషనర్ పంచుకునేవారు.ఇప్పుడు దౌత్య కార్యాలయం పాక్‌ను అప్రమత్తం చేసినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. భారత్ అందించిన సమాచారంతో పాక్ యంత్రాంగం తమ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు- తెలిపాయి. అయితే, దీనిపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో దాయాదిపై తీవ్రంగా మండిపడిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960 నుంచి ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. జూన్ 26 నుంచి ఇప్పటివరకు 780 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. మరో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు.

# గచ్చిబౌలిలో రేవ్ పార్టీ భగ్నం

## పట్టుబడ్డ వారిలో రాజమండ్రి డిప్యూటి తహసిల్దార్



**హైదరాబాద్, ఆగస్టు 25 :** మరో రేవ్ పార్టీని ఈగల్ టీమ్.. గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్ పార్టీ భగ్నం చేశారు. మాదాపూర్ డీసీపీ వినీత్ దీనికి సంబంధించి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెరట్‌లో రైడ్ నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని, అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ ఫెడ్లర్లు తేజ, విక్రమ్ తోపాటు ముగ్గురు వినియోగదారులు నీలిమ, పురుషోత్తం, భార్గవ్ ఉన్నారు. ట్రాన్స్‌పోర్టర్ చందన్ కూడా వీరిలో ఉన్నారని డీసీపీ చెప్పారు. నిందితుల నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, 20 గ్రాముల కొకైన్, 08 ఎక్స్టసీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంఏ సీజ్ చేశామని డీసీపీ తెలిపారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన రాహుల్, మణిదీప్ ఇద్దరు పరారీలో ఉన్నారని డీసీపీ అన్నారు. విక్రమ్, తేజ, నీలిమ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా, రాజమండ్రిలలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ న్యూ ఇయర్ సందర్భంగా గోవాలో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. అందులో నీలిమ కూడా ఉన్నారు. పట్టుబడ్డ నిందితులు ప్రతిసారీ రేవ్ పార్టీకి రాహుల్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఈ కేసులో పట్టుబడ్డ డ్రగ్ ఫెడ్లర్ విక్రమ్.. మల్నాడు రెస్టారెంట్ సూర్యకు స్నేహితుడు.అని డీసీపీ తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు మణిదీప్ డిప్యూటీ- తహసిల్దార్‌గా పని చేస్తున్నాడు. మణిదీప్ రాజమండ్రిలో ఉంటూ, రాజమండ్రితో పాటు గోవాలో పార్టీలు అరెంజ్ చేస్తాడు. రాజమండ్రిలో మణిదీప్‌కు సొంత ఫాంహౌస్ ఉంది. అక్కడ కూడా రేవు పార్టీలు ఏర్పాటు చేశాడు. నీలిమకు, తేజకు మణిదీప్ డ్రగ్స్ అలవాటు- చేశాడు. విక్రమ్, నీలిమ ఐటీ ఉద్యోగులు. తేజకు క్లౌడ్ కిచెన్ బిజినెస్ ఉంది. బిజినెస్‌లో లాభాలు రాకపోవడంతో రేవు పార్టీ అరేంజ్ చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన రాహుల్ కు నైజీరియన్ మైక్ డ్రగ్స్ సప్లయ్ చేసాడు. తేజా డబ్బులు ఇస్తే చందన్ డ్రగ్స్ తీసుకు వస్తాడు. బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున ఈ డ్రగ్స్ తీసుకు వచ్చారు.

# రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహరణ

## ఢిల్లీ పోలీసులకే రోణ బాధ్యతలు అప్పగింత



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** ఢిల్లీ ముఖ్యమంత్రికి కల్పించిన జెడ్ కేటగిరీ సీఆర్‌పీఎఫ్ సెక్యూరిటీని కేంద్రం ఉపసంహరించుకు న్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇకపై ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రత కల్పించనున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై దాడి చేసిన నేపథ్యంలో కేంద్రం సీఎంకు జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించింది. ముఖ్యమం త్రికీ భద్రత కల్పించాలని కేంద్ర హోమ్ శాఖ సీఆర్‌పీఎఫ్‌ను ఆదేశించింది. ఈ భద్రతను మరింత కాలం పొడిగించొచ్చన్న వార్తలు వెలువడ్డాయి. అయితే, కేంద్రం ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ భద్రతా ఏర్పాట్లను తొలగించేందుకు నిర్ణయించింది. ఇకపై సీఎం భద్రత వ్యవహారాలను ఢిల్లీ పోలీసులు పర్యవేక్షించనున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సఖ్రియా రాజేశ్‌భాయ్ ఖిమ్జి ఆటోడ్రైవర్ అని, అతడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన వాడని పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తులో భాగంగా పోలీసులు.. సీఎం నివాసంలో భద్రతా లోపాలను కూడా గుర్తించారు. ఈ లోపాల కారణంగా పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను హోం మంత్రిత్వ శాఖకు పంపించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
26 ఆగస్టు 2025
కరీంనగర్


# ఖాజీపూర్ వక్ఫ్ భూమి స్వాధీనంలో ఆలస్యం వద్దు

- కరీంనగర్ ముస్లింల అవసరాల కోసం ఈవక్ఫ్ భూమిని వినియోగంలోకి తేవాలి
- ఎమ్మెల్యే గంగుల ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ వినతిపత్రం



**నేటి సాక్షి కరీంనగర్:** కొత్తపల్లి హావేలి మండలంలోని ఖాజీపూర్ వక్ఫ్ బోర్డు కు సంబంధించిన, కోట్లాది రూపాయల విలువ చేసే 55ఎకరాల భూమిని, కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకోవడంలో ఆలస్యం చేయవద్దని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం కరీంనగర్ పర్యటనకు వచ్చిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ కి, గులాం అహ్మద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ..2016లో ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ గతంలో అన్యాక్రాంతం అయిన ఖాజీపూర్ వక్ఫ్ భూమిని విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని, లెటర్ ఇచ్చిన నేపథ్యంలో, విచారణ పూర్తయినప్పటికీ అట్టి భూమి స్వాధీనాన్ని ఆచరణలో అమలు చేయాలని కోరారు. వక్ఫ్ యాక్ట్ 1990 గెజిట్ ప్రకారం ఖాజీపూర్ రెవెన్యూ పరిధిలోని 122, 126, 129, 154, 171 సర్వే నెంబర్లలో 55ఎకరాల 22గుంటల భూమి వక్ఫ్ బోర్డ్ దేనని తేలిందన్నారు. ఈవక్ఫ్ భూమిలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫామ్ హౌస్ ఉందన్నారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వందలాది మంది కరీంనగర్ ముస్లింల సమక్షంలో ఖాజీపూర్ భూమి వక్ఫ్ బోర్డుదని తేలితే, తన ఆధీనంలో ఉన్న భూమితో పాటు అదనంగా మరో 5ఎకరాలు కలిపి ఇస్తానని, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నాడు చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. ఆనాడు గంగుల కమలాకర్ చేసిన వాగ్దానానికి కట్టుబడి, ఎంఐఎం పార్టీ పిలుపుతో, కరీంనగర్ ముస్లిం సమాజం క్లిష్ట పరిస్థితుల్లో రెండుసార్లు ఓట్లేసి గెలిపించారని గుర్తు చేశారు. ఈ 55ఎకరాల వక్ఫ్ భూమిలో కరీంనగర్ ముస్లింల అవసరాల కోసం 30 ఎకరాల్లో ఈద్గా, 10ఎకరాల్లో మినీ హజ్ హౌస్,10ఎకరాల్లో మైనారిటీ స్టడీ సర్కిల్, ఇంటిగ్రేటెడ్ మైనారిటీ కేజీ టు పీజీ స్కూల్ కాలేజ్ కాంప్లెక్స్, మిగతా భూమిలో మినీ స్టేడియం నిర్మాణాలకు గానూ, ఈఖాజీపూర్ వక్ఫ్ బోర్డుభూమి రాబోయే యాభై సంవత్సరాల భవిష్యత్తు ముస్లిం తరాలకు సరిపోతుందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో చింతకుంటలో ఈద్గా కు కేటాయించిన స్థలం వివాదంలో ఉందని, మొన్న బీఆర్ఎస్ హయాంలో కొత్తపల్లిలో ఈద్గా కోసం స్థలం కేటాయించామని చెప్పిన అంశం గాలిలో మేడలా కేవలం కాగితాలకే పరిమితమైందని, కరీంనగర్ ముస్లిం సమాజానికి మాయ మాటలు చెప్పి, మసిపూసి మారేడు కాయ చేయడం తగదన్నారు. ఇవన్నీ ముస్లింల సమస్యలు పరిష్కారం కావాలంటే, కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇప్పుడైనా కరీంనగర్ ముస్లిం సమాజానికి పూర్తిస్థాయిలో మేలు జరగాలంటే ఖాజీపూర్ వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. కరీంనగర్ లో ప్రధాన కూరగాయల మార్కెట్ భూమిని అదాలత్ మజీద్ కు అప్పజెప్పాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ వారు తప్పుడు పత్రాలతో కోర్టులో కేసు వేశారన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో మున్సిపల్ కార్పొరేషన్ కోర్టులో వేసిన కేసును విత్ డ్రా చేసుకోని, అదాలత్ మజీద్ కు భూమిని ఇవ్వాలన్న అంశం 2023అసెంబ్లీ ఎన్నికల సమయంలో బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, మున్సిపల్ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ల మధ్య మాట ముచ్చట జరిగినప్పుడు తాను ఉన్నానని, కానీ అది ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల మార్కెట్ స్థలాన్ని అదాలత్ మస్జిద్ కు తప్పనిసరి గా అప్పగించాలన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల, భూముల పరిరక్షణకు ఎంఐఎం పార్టీ అలుపెరగకుండా పోరాటం చేస్తుందన్నారు.

# జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

- ప్రభుత్వ భూమికి కబ్జా చెర నుంచి విముక్తి
- 2వేల గజాల భూమి విలువ వందకోట్లు: హైడ్రా



**హైదరాబాద్, ఆగస్ట్ 25:** హైడ్రా మరో ఆక్రమణను తొలగించింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలోని ప్రధాన రహదారికి ఆనుకుని, ఆక్రమణలకు గురైన 2,000 చ.గ.ల భూమిని కాపాడినట్టు- హైడ్రా అధికారులు వెల్లడించారు. మార్కెట్‌లో ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లుగా ఉంటుందని హైడ్రా పేర్కొన్నది. గత రెండు దశాబ్ధాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీహిల్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిందని హైడ్రా తెలిపింది. పిల్లా సత్యనారాయణ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించి, ఫేక్ ఇంటి నెంబర్ క్రియేట్‌చేసి అందులో నర్సరీ నడుతున్నాడనీ, ఆయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్టు- హైడ్రా అధికారులు వివరించారు. ఆ భూమిని జీహెచ్‌ఎంసి పలుమార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టును కూడా తెచ్చుకున్నాడు. స్టేటస్‌కో ఉంటుండగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. నర్సరీ నడపరాదు. కానీ, అక్కడ అనుమతిలేని పెద్దల నిర్మాణాలు, నర్సరీ వ్యాపారాన్ని నిర్వహించారు. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు. నర్సరీ నడుపుతున్న సత్యనారాయణకు హైడ్రా నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది. గతంలో ఉన్న స్టేటస్‌కోను కూడా కొట్టేసి.. హైడ్రా తీసుకోబోయే చర్యలకు హైకోర్టు అనుమతినిచ్చిందని హైడ్రా అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లో కూల్చివేతలను హైడ్రా చేపట్టింది. నర్సరీలో మొక్కలను తరలించుకునేందుకు అవకాశం ఇచ్చి అక్కడ పెద్దలతో పాటు- ఆక్రమణలను తొలగించింది. 2.000 చ.గ.ల స్థలంలో హైడ్రా కాపాడినట్టు- పేర్కొంటూ బోర్డులను హైడ్రా ఏర్పాటు- చేసింది. జూబ్లీహిల్స్ కోఆపరేటవి హౌసింగ్ సొసైటీ- అధ్యక్షుడు రవీంద్రనాథ్‌తో పాటు- పాలక మండలి సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు. సుదీర్ఘంగా తాము చేస్తున్న న్యాయ పోరాటం ఫలించిందని వారు పేర్కొన్నారు. రూ. 100 కోట్ల విలువచేసే భూమిని కబ్జాదారుల నుండి విడిపించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు- జీహెచ్‌ఎంసి అధికారులకు సొసైటీ- ప్రతినిధులు, పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రవక్త జన్మదిన మాసోత్సవాలు షురూ

**సెప్టెంబర్25 వరకు వివిధ కార్యక్రమాలు**

**విద్యార్థులకు వ్యాస, ఉపన్యాస పోటీలు**




**నేటి సాక్షి కరీంనగర్:** జమాతే ఇస్లామీ హింద్(జేఐహెచ్) కరీంనగర్ ఆధ్వర్యంలో 'ప్రవక్త మహ్మద్(స) జన్మదినం', 'మిలాద్ ఉన్ నబీ'ని పురస్కరించుకొని, ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్25 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు మహ్మద్ నయీముద్దీన్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని మైత్రీ హొటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉత్తమ సమాజం, సామాజిక రుగ్మతలను రూపుమాపడం, ఇహ-పరలోకాల సాఫల్యం కోసం ప్రవక్త మహ్మద్(స) బోధనలు ఎంతో దోహదపడుతాయని చెప్పారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) "అందరివాడు" అని, ఆయన కేవలం ఒక వర్గానికి కాకుండా సమస్త మానవాళికి మార్గదర్శకంగా పంపబడ్డారని, ఆయన కరుణ, దయ అందరిపట్ల సమానంగా ఉంటాయని, ఆయన బోధనలు అన్ని వర్గాల ప్రజలకూ వర్తిస్తాయని, ఆయన దయాదృష్టి అంతరిక్షం నుండి భూమి వరకు, ఆదం నుండి ప్రళయం వరకు అందరిపట్ల సమానంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన రహతుల్ ఆలమీన్ అని చెప్పారు. ప్రవక్త కేవలం ముస్లింలకే హితబోధ చేయలేదని, మానవులందరికీ ఆయన మార్గనిర్దేశం చేశారన్నారు. సమసమాజం ఆయన చేసిన కృషి అందరికీ అనుసరణీమన్నారు. ప్రవక్త బోధనలను సమాజంలో విస్తరింపజేసేందుకు జమాతే ఇస్లామీ హింద్ విశేష కృషి చేస్తున్నదని అన్నారు. ప్రవక్త చరిత్ర, బోధనలు, సమాజం కోసం చేసిన కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు జేఐహెచ్‌ఆధ్వర్యంలో క్యాడర్ మీట్, వివిధ పాఠశాలలు, కాలేజీల్లో పోటీలు నిర్వహించడంతో పాటు 'చెడు నిర్మూలన' అనే అంశంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు నిర్ణయించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహెబ్ అహ్మద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇసాఖ్ అలీ, కో కన్వీనరగ్ అమ్మర్ లతీఫీ తదితరులు పాల్గొన్నారు.







## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికలకు

# నోడల్ అధికారుల నియామకం

**హైదరాబాద్, ఆగస్టు 25:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల సమర్థ నిర్వహణ కోసం ముందస్తు ఏర్పాట్లను చేయుటకు నోడల్ అధికారులను హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ నియమించారు.

**నోడల్ అధికారులు..**

- మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ – ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి ఈవీఎం వివిప్యాట్ నిర్వహణ – కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌవన్ ట్రైనింగ్ –ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్
- ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్ – సి.టి.ఓ శ్రీనివాస్ మెటీరియల్ మేనేజ్మెంట్ – డ్మిన్ అదనపు కమిషనర్ కె. వేణుగోపాల్
- ఎంసిసి – అదనపు ఎస్.పి. (విజిలెన్స్) ఎం. సుదర్శన్ లా అండ్ ఆర్డర్, వల్నరబుల్ మ్యాపింగ్, డిస్ట్రిక్ట్ సెక్యూరిటీ ప్లాన్ – డి.ఎస్.పి. నరసింహా రెడ్డి
- ఎక్స్పెండిచర్ మానిటరింగ్ – చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి
- ఎన్నికల పరిశీలకులు – అసిస్టెంట్ వెటర్నరీ అధికారి విల్సన్
- డమ్మీ బ్యాలెట్ పేపర్ – సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణహోమీడియా కమ్యూనికేషన్ ఎంసిఎంసి – సిపిఆర్ఓ సెక్షన్ పిఆర్ఓ ఎం. దశరథ్
- సైబర్ సెక్యూరిటీ, ఐటి కంప్యూటరైజేషన్ – ఐటి జాయింట్ కమిషనర్ సి. రాధా

# గంజాయి రహిత జిల్లానేలక్ష్యం

**వ్యవసాయ భూమిలో 95 గంజాయి మొక్కలు స్వాధీనం**

**నేటి సాక్షి , ఆదిలాబాద్:** ఆదిలాబాద్ ను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. నార్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గాంజాయి పండిస్తున్నారనే సమాచారం మేరకు సీసీఎస్ బృందం, నార్నూర్ పోలీసులు సంయుక్తంగా నార్నూర్ మండలంలోని సుంగాపూర్ గ్రామ శివారులోని పంట చేలల్లో తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సుంగాపూర్ గ్రామ నివాసి కొడప దేవురావు తన వ్యవసాయ భూమిలో చట్ట వ్యతిరేకంగా పండిస్తున్న95 గంజాయి మొక్కలు లభించినట్లు పేర్కొన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని అతనిపై నార్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గంజాయిని జిల్లాలో రూపుమాపడానికి అనుక్షణం జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో గంజాయి లభించకుండా పటిష్టమైన చర్యలను చేపడుతున్నట్లు చెప్పారు. గంజాయి పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లభ్యమైన 95 గాంజాయి మొక్కల విలువ బహిరంగ మార్కెట్లో రూ.9.5 లక్షల విలువ చేస్తుందని తెలిపారు. ఘటన స్థలంలో వ్యవసాయ అధికారితో ధ్రువీకరించిన అనంతరం పంచనామ నిర్వహించడం జరిగిందని అన్నారు.

# సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర కీలకం



**నేటి సాక్షి గంభీరావుపేట:** సమాజాభివృద్ధిలో పత్రిక విలేకరుల పాత్ర ఎంతో కీలకమని మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ అన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గం టీయూడబ్ల్యూజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గాన్ని శాలువతో ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షుడు బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్ చారి, కోశాధికారి నారోజు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, బ్రహ్మచారి అర్జున్ రెడ్డి, సలహాదారులు సిరిపురం అంజయ్య పెరియర్ రామస్వామి, ఏడబోయిన శంకర్, రమేష్, గణేష్, కార్యవర్గ సభ్యులు ఎడబోయిన నారాయణ, షేక్ షబ్బీర్, మిట్టపల్లి బాలరాజు, భరత్, తోక దేవదాస్ లను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రికలు అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తాయన్నారు. వాస్తవాలను తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలియజేయడం కీలకం కావాలన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# భక్తి.. ఆరోగ్యశక్తి!

## వినాయక పత్రిలో ఆయుర్వేద గుణాలు

హిందూ సంప్రదాయంలో పూర్తిగా ప్రకృతి, విజ్ఞానంతో ముడిపడి ఉంటుంది. చివరకు పండుగల్లో సైతం సైన్స్‌ను మేళవించి ఆచరించడం ఒక్క హైందవ సంప్రదాయంలోనే కన్పిస్తుంది. దేవుళ్లతోపాటు ప్రకృతిని ఆరాధించడం అనాదిగా వస్తున్న ఆచారం. తరాలు మారుతున్నా, యుగాలు మారుతున్నా, వీటిలో ఎటువంటి మార్పు లేకపోవడం సంస్కృతి, సంప్రదాయలకు మనమిచ్చే విలువలకు నిదర్శనం. వినాయక చవితి రోజు పూజకు వినియోగించే 21 రకాల పత్రిలో ఎన్నో రకాల ఆయుర్వేద ఔషధ గుణాలున్నాయి. ఆ మొక్కల గాలి తగిలిన తోడనే కొన్ని వ్యాధులు నయమవుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఏ మొక్కలో ఎటువంటి ఔషధ గుణాలున్నాయో తెలుసుకుందాం. ఈ రకాల్లో ఒకటి, రెండు మినహా మిగిలినవన్నీ మనకు నిత్యం అందుబాటులో ఉండేవే కావడం గమనార్హం. అయితే వీటిని సంబంధిత వ్యాధులకు వినియోగించుకునే వారు తప్పని సరిగా ఆయుర్వేద వైద్యుల సలహా మేరకు మాత్రమే వినియోగించుకుంటే బాగుంటుంది.

### 1. మాచీప్రతం (దవణం)

దద్దురులు, తలనొప్పి, వాతనొప్పి, కళ్లకు సంబంధించిన వ్యాధులు, చర్మసంబంధ వ్యాధులు తగ్గించటానికి ఉ పయోగపడుతుంది.



### 2. బృహతి పత్రం (వాకుడు)

దగ్గు, జలుబు, జ్వరం, అజీర్ణం, మూత్ర వ్యాధులతో పాటు నేత్ర సంబంధ వ్యాధులకు, దంత సంబంధ వ్యాధులకు ఉపయోగపడుతుంది.



### 3. బిల్వపత్రం (మారేడు)

జిగట విరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్ర సంబంధ వ్యాధలతో పాటు శరీరం నుంచి వచ్చే దుర్గంధాన్ని తగ్గించాటానికి కూడా దీన్ని వినియోగిస్తారు.



### 4. దుర్వాయుగ్మం (గరిక)

గాయాలు, చర్మ వ్యాధులు, దద్దుర్లు, మూత్రంలో మంట, ముక్కు సంబంధ వ్యాధులు, ఉదర సంబంధ వ్యాధులు, మొలల నివారణకు ఉపయోగపడుతుంది.



### 5. దత్తూర పత్రం (ఉమ్మెత్త)

సెగ గడ్డలు, స్థనవాపు, చర్మ వ్యాధులు, పేనుకొరుకుడు, శరీర నొప్పులు, శ్వాసకోశ వ్యాధులతో పాటు మహిళలకు సంబంధించిన రుతువ్యాధుల నివారణకు ఎంతగానో ఉ పయోగపడుతుంది.



### 6. బదిరిపత్రం (రేగు)

జీర్ణకోశ, రక్తసంబంధ వ్యాధులతో పాటు చిన్న పిల్లలకు వచ్చే పలు రకాల వ్యాధుల నివారణకు, రోగ నిరోధక శక్తిని పెంచటానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.



### 7. అపామార్గపత్రం (ఉత్తరేణి)

దంత సంబంధ వ్యాధులు, చెవిపోటు, రక్తం స్రావణికి, ఆనెలు, అతి ఆకలి, జ్వరం, మూత్రపిండాల్లోని రాళ్లను తొలగించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది.



### 8. తులశిపత్రం (తులశి)

జలుబు, దగ్గు, జ్వరం చెవిపోటు, పన్నునొప్పి, తుమ్ములు, తలలోని చుండ్రు, వ్యాధులను తగ్గించటంతో పాటు గాయాలు అయినప్పుడు వాటిని త్వరగా మాన్పించేందుకు ఎంతగానో ఉ పయోగపడుతుంది.



### 9. దూతపత్రం (మామిడి)

మామిడి ఆకులు, చిగుర్లు రక్తవిరేచనాలు, చర్మ వ్యాధుల నివారణతో పాటు శుభకార్యాలకు తోరణాలు కట్టడం వలన ఇళ్లలోని క్రిములు నివారించటానికి, ప్రత్యేక పూజకు ఉ పయోగపుడుతుంది.



### 10. కరవిపత్రం (గన్నేరు)

కణుతులు, తేలుకాటు, విషకీటకాలు కాటు వేసినప్పుడు మంచి ఔషధంలా ఉపయోగపడుతుంది. అదేవిధంగా దురద, కళ్లు, చర్మ సంబంధ వ్యాధులు తగ్గించేందుకు కూడా ఉ పయోగపడుతుంది.



### 11. విష్ణుక్రాంతపత్రం (విష్ణుక్రాంత)

జ్వరం, కఫం, జలుబు, దగ్గు, ఉబ్బసం లాంటి వాటికి మంచి ఔషధంలా పనిచేస్తుంది. ముఖ్యంగా మనిషిలోని జ్ఞాపక శక్తిని పెంచటానికి బాగా ఉపయోగపడుతుంది.



### 12. దాడిమీ పత్రం (దానిమ్మ)

విరేచనాలు, అతిసారం, కామెర్లు, దగ్గు, మొలలు, ముక్కు నుంచి రక్తంకారటం, కళ్ల కనతలు, గొంతునొప్పి, చర్మ వ్యాధులు తగ్గించటానికి ఉపయోగపడుతుంది.



### 13. దేవదారు పత్రం (దేవదారు)

అజీర్ణి, పొట్ట సంబంధ వ్యాధులు, చర్మ, కంటి సంబంధ వ్యాధులు నివారించటానికి ఉపయోగపడుతుంది.



### 14. మరువకపత్రం (మరువం)

జీర్ణశక్తి ఆకలి పెంచటానికి, జుత్తు రాలటం, చర్మవ్యాధులు తగ్గించటానికి, సువాసనకు ఉపయోగపడుతుంది.



### 15. సింధువార పత్రం (వావిలి)

జ్వరం, తలనొప్పి, కీళ్లనొప్పులు, గాయాలు, చెవిపోటు, చర్మ సంబంధ వ్యాధులు, మూర్ఛ వ్యాధిలతో పాటు స్త్రీలకు ప్రసవం తరువాత వచ్చే ఇబ్బందులు తొలగించటానికి ఉ పయోగపడుతుంది.



### 16. జాజీపత్రం(జాజీ)

వాతనొప్పులు, జీర్ణాశయం వ్యాధులు, మలాశయ వ్యాధులు, నోటీ పూత, దుర్వాసన కామెర్లు, చర్మ సంబంధ వ్యాధులు తగ్గించటానికి ఉపయోగపడుతుంది.



### 17. గండకీ పత్రం (దేవకాంఛనం)

మూర్ఛవ్యాధి, కఫం, పొట్ట సంబంధ వ్యాధులు, నులు పురుగుల నివారణకు ఉ పయోగపడుతుంది.



### 18. శమీపత్రం (జమ్మి)

కఫం, మూలవ్యాధి, కుష్టువ్యాధి, అతిసారం, దంత సంబంధ వ్యాధులు నివారించటానికి ఉ పయోగపడుతుంది.



### 19. అశ్వత్థపత్రం (రావి)

మలబద్ధకం, కామెర్లు, వాంతులు, మూత్ర వ్యాధులు, పలు రకాల జ్వరాలు, నోటి పూత, చర్మవ్యాధులు నివారించటానికి ఉపయోగపడుతుంది. అదే విధంగా జీర్ణశక్తి, జ్ఞాపకశక్తిని పెంచటానికి కూడా ఇది ఉపయోగపడుతుంది.



### 20. అర్జునపత్రం (మద్ది)

చర్మవ్యాధులు, కీళ్లనొప్పులు, మలాశయ దోషాలు, గుండెజబ్బుల నివారణకు ఉపయోగపడుతుంది.



### 21. అర్కపత్రం (జిల్లేడు)

చర్మవ్యాధులు, శగ గడ్డలు, కీళ్ల నొప్పులు, చెవిపోటు, గోరింత దగ్గు, దంత వ్యాధులు, విరేచనాలు, పలు రకాల వ్యాధులకు ఉపయోగపడుతుంది.



# టీమిండియా ముందున్న కొత్త టార్గెట్ ఆసియా కప్ 2025

## కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్

భారత క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్‌గా గౌతం గంభీర్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వైట్ బాల్ మ్యాచ్‌లలో అతని రికార్డు బాగుంది. టెస్ట్ సిరీస్‌లో అయితే మిశ్రమ ఫలితాలు వస్తున్నాయన్న కారణంగా కొన్ని రోజుల కిందట ట్రోలింగ్ బాధితుడిగా మారాడు. టీమిండియా ముందున్న కొత్త టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ ఆసియా దేశాలు పాల్గొనే టోర్నీలో విజేతగా నిలిచి సత్తా చాటాలని భారత జట్టు భావిస్తోంది. ఈ సారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుండటం మనకు కలిసి రానుంది. హెడ్ కోచ్ గంభీర్‌కు కేవలం 15 నెలల్లో టీమ్ ఇండియాకు రెండో ట్రోఫీని గెలిపించే అవకాశం వచ్చింది. ఇంతకు ముందు, గంభీర్ హెడ్ కోచ్‌గా భారత్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. అంతకు ముందు ద్రావిడ్ కోచ్‌గా 2024 టీ20 ప్రపంచ కప్ భారత్ నెగ్గింది. టీ20లలో కోచ్ గంభీర్ కోచింగ్ రికార్డు ఎలా ఉందో చూడండి. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జట్టు మొత్తం 13 టీ20 మ్యాచ్‌లు ఆడగా.. వాటిలో 11 సార్లు విజయం సాధించింది. కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్ అనిపించుకున్నాడు. తమ్ గంభీర్ 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. మొదటిసారిగా శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో భారత కోచ్ పదవిని చేపట్టాడు, అంతకుముందు జింబాబ్వే పర్యటనలో లక్ష్మణ్ తాత్కాలిక కోచ్‌గా ఉన్నాడు. గంభీర్ కోచ్‌గా 13 మ్యాచ్‌లలో టీమిండియా కేవలం దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌తో మాత్రమే ఓటమిపాలైంది. గంభీర్ కోచ్ అయ్యాక సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, వరుణ్ చక్రవర్తి టీ20లలో అద్భుతమైన ప్రదర్శన చేశారు. తాజాగా గంభీర్ కోచ్‌గా భారత్ తొలిసారిగా ఆసియా కప్‌లో బరిలోకి దిగడానికి సన్నద్ధమవుతోంది. వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్ టోర్నమెంట్‌లలో భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ 13 మ్యాచ్‌లలో 44.07 సగటుతో 573 పరుగులు చేయగా.. ఇందులో ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్‌లో గంభీర్ ఎప్పుడూ ఆడలేదు. గంభీర్ చివరగా 2012లో ఆసియా కప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఏడాది తరువాత శుభ్‌మన్ గిల్ జట్టులోకి వచ్చాడు. కానీ రెగ్యూలర్‌గా టీ20లు ఆడుతూ అద్భుత ప్రదర్శన చేసిన శ్రేయస్ అయ్యర్‌ను సెలక్ట్ చేయకపోవడంపై ఇప్పటికీ విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేయకపోవడం, ఆసియాప్ కప్ లోనూ మొండిచేయి చూపించడంతో పలువురు మాజీ క్రికెటర్లు అయ్యర్‌కు మద్దతు తెలిపారు.



### ఆసియా కప్ 2025లో పటిష్టంగా బ్యాటింగ్

టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు. శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో ఐపీఎల్ 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

### ఆసియా కప్ కోసం ఎంపిక చేసిన జట్టు..

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్) శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చకరవర్తి, కుల్దీప్ యాదవ్

## టీమ్ఇండియా జెర్సీ స్పాన్సర్‌షిప్ నుంచి

# డ్రీమ్ 11 ఔట్

### టీమ్ఇండియా కొత్త స్పాన్సర్‌గా ఎవరు?... త్వరలోనే టెండర్లు పిలువనున్న బీసీసీఐ



భారత ప్రభుత్వం రీసెంట్‌గా నగదుతో ముడిపడిన ఆన్‌లైన్ గేమింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు చట్టం తీసుకొచ్చింది. అయితే ఇది క్రికెట్‌పైనా ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది. ప్రస్తుతం టీమ్ఇండియాకు జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11 అగ్రిమెంట్ క్యాన్సిల్ చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో టీమ్ఇండియా కొత్త స్పాన్సర్‌ను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో రెండు వారాల్లో ఆసియా కప్ టోర్నమెంట్ ప్రారంభం కావాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో డ్రీమ్ 11 ఒప్పందం నుంచి తప్పుకుంటే, ఈ గ్యాప్‌లోనే బీసీసీఐ కొత్త స్పాన్సర్‌ను నియమించుకోవాల్సి ఉంటుంది. ఆసియా కప్‌లో కొత్త స్పాన్సర్ పేరునే జెర్సీపై ముద్రించాల్సి ఉంటుంది. అందుకే ఈ గ్యాప్‌లోనే కొత్త స్పాన్సర్లకు టెండర్లు పిలవాల్సి ఉంటుంది. అయితే టైమ్ తక్కువగా ఉన్నందున, ఆసియా కప్‌లోపు నయా స్పాన్సర్ దొరక్కపోతే, భారత్ స్పాన్సరర్ లేకుండానే ఆడే అవకాశం ఉంది. కానీ, దాదాపు టీమ్ఇండియాకు అలాంటి పరిస్థితి ఏర్పాడే ఛాన్స్‌లు చాలా తక్కువ. ఎందుకంటే భారత్‌కు స్పాన్సర్షిప్ అనగానే దేశంలోని పెద్ద పెద్ద కంపెనీలు బిడ్డింగ్ వేసేందుకు క్యూ కడతాయి. అందుకే అటు బీసీసీఐ కూడా త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు తెలుస్తోంది. డ్రీమ్ 11 స్థానాన్ని భర్తీ చేసేందుకు దేశంలోని పలు బడా కంపెనీలు ఆసక్తి చూపించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆటోమొబైల్ కంపెనీలు, FMCG రంగాలు టీమ్ఇండియా స్పాన్సర్‌షిప్ తీసుకునేందుకు ఆసక్తి చూపించవచ్చు. జెరోధా, ఏంజెల్ వన్, గ్రో వంటి ఫిన్‌టెక్ సంస్థలు కూడా తమ వ్యాపారన్ని విస్తరించుకునేందుకు స్పాన్సర్‌షిప్ రేసులోకి రావొచ్చు. వీటితోపాటు ఇక దిగ్గజ సంస్థలు రిలయన్స్, అదానీ గ్రూప్‌లు కూడా బిడ్డింగ్ రేస్‌లో పాల్గొనే ఛాన్స్ ఉంది. డ్రీమ్ 11 నిష్క్రమణను వారు ఓ అవకాశంగా ఉపయోగించుకోవచ్చు. అలాగే ఈ సంస్థలు ఇప్పటికే ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ లీగ్?ల్లో పెట్టుబడులు సైతం పెట్టాయి. ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ తమ బ్రాండ్ పేరు వినిపించేలా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. కాగా, టాటా గ్రూప్ సంస్థ ఐపీఎల్‌కు మెయిన్ స్పాన్సరర్‌గా వ్యవహరిస్తోంది. అయితే ఈ స్పాన్సర్‌షిప్ డీల్?పై బీసీసీఐ నుంచి ఇప్పటిదాకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ, భారత పార్లమెంట్ చేసిన చట్టాలకు కట్టుబడి ఉంటామని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే డ్రీమ్ 11 స్థానంలో కొత్త స్పాన్సర్ వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కానీ, ఇంకా దీనిపై అఫీషియల్ అనౌన్స్?మెంట్ రావాల్సి ఉంది.

### టీమిండియాకు కొత్త స్పాన్సర్ టయోటా మోటార్స్!?

**టీమిండియా స్పాన్సర్‌షిప్‌పై ఆసక్తి చూపిస్తున్న టయోటా**

ఆసియా కప్ 2025 ప్రారంభానికి కొన్ని వారాల ముందు, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు ఒక పెద్ద సమస్య ఎదురైంది. ఆన్‌లైన్ గేమింగ్ చట్టం కారణంగా, టీమిండియా ప్రస్తుత మెయిన్ స్పాన్సర్ అయిన డ్రీమ్11 ఒప్పందం నుంచి తప్పుకుంది. బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. డ్రీమ్11తో ఉన్న ఒప్పందాన్ని మధ్యలోనే రద్దు చేసుకున్నామని, ఇకపై ఇలాంటి కంపెనీలతో స్పాన్సర్‌షిప్ చేయబోమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు ఆసియా కప్‌కు ముందు కొత్త స్పాన్సర్‌ను ఎంపిక చేసుకోవాల్సిన సవాల్‌ను బీసీసీఐ ఎదుర్కొంటోంది. ఈ విషయంలో రూ.65 వేల కోట్లకు పైగా సంపాదించే ఒక పెద్ద కంపెనీ పేరు తెరపైకి వచ్చింది.భారత జట్టు ఆసియా కప్‌లో ఎలాంటి స్పాన్సర్ పేరు లేకుండా ఆడాల్సి రావచ్చు. అయితే, ఈ సమయంలో ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టయోటా టీమిండియా స్పాన్సర్‌షిప్‌పై ఆసక్తి చూపింది. ఒక రిపోర్ట్ ప్రకారం.. జపాన్‌కు చెందిన ప్రసిద్ధ కార్ల కంపెనీ టయోటా, భారత జట్టుకు టైటిల్ స్పాన్సర్‌గా మారాలని కోరుకుంటోంది. ఈ కంపెనీ భారత్‌లో టయోటా కిర్లోస్కర్ జాయింట్ వెంచర్ కింద పనిచేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో, ఇది రూ.56,500 కోట్లకు పైగా ఆదాయం సాధించింది. టయోటా వంటి ఇంత పెద్ద కంపెనీ స్పాన్సర్‌షిప్‌పై ఆసక్తి చూపడం బీసీసీఐకి ఒక గొప్ప అవకాశం. ఇటీవల టయోటా మోటార్స్ ఇంగ్లాండ్ క్రికెట్ జట్టుకు టైటిల్ స్పాన్సర్‌గా మారింది. అంతకుముందు ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుతో కూడా వారికి అనుబంధం ఉంది. నివేదిక ప్రకారం, టయోటాతో పాటు ఒక ఫైనాన్షియల్ టెక్నాలజీ (ఫిన్-టెక్) కంపెనీ కూడా టీమిండియాతో భాగస్వామ్యం కావాలని చూస్తోంది. అయితే, ఈ కంపెనీ పేరు ఇంకా బయటకు రాలేదు. ఇప్పుడు బీసీసీఐ ఎవరితో ఒప్పందం కుదుర్చుకుంటుందో తెలియాలంటే వేచి చూడాల్సిందే. అయితే, ఆసియా కప్‌లో స్పాన్సర్ లేకుండా ఆడకుండా ఉండాలంటే బీసీసీఐ వీలైనంత త్వరగా ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

## ఆ నలుగురి బౌలింగ్ చాలా కఠినంగా అనిపించేది

**నా కెరీర్‌లో నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్లు**

**ప్రతీ కెప్టెన్‌కు వారి సొంత బలాలు ఉన్నాయి**

**అందరి సారథ్యాన్ని నేను ఆస్వాదించాను**

**టీమిండియా టెస్ట్ స్పెషలిస్ట్, నయా వాల్ చతేశ్వర్ పుజారా**



టీమిండియా టెస్ట్ స్పెషలిస్ట్, నయా వాల్ చతేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అన్ని ఫార్మాట్ల భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా ఆదివారం ప్రకటించాడు. 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన పుజారా 103 టెస్ట్‌లు ఆడి 43 సగటుతో 7,195 పరుగులు చేశాడు. ఇందులో మూడు డబుల్ సెంచరీలు, 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 278 మ్యాచ్‌లు ఆడిన పుజారా 51 సగటుతో 21,301 పరుగుల చేశాడు. ఇందులో 68 సెంచరీలతో పాటు 81 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో ఆర్‌సీబీ, పంజాబ్, సీఎస్‌కేకు ప్రాతినిధ్యం వహించాడు. ఆర్‌సీబీ, పంజాబ్ తరఫున 22 ఇన్నింగ్స్‌ల్లో 390 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా నెంబర్ 3 బ్యాటర్‌గా అనేక రికార్డ్స్ సృష్టించాడు. 2023లో భారత జట్టుకు దూరమైన పుజారా.. మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేదు. ఈ సమయంలో భారత నెంబర్ 3 ఆటగాడిగా అనేక మంది ఆడినా.. ఎవరూ నిలకడగా రాణించలేకపోయారు. ఇదే పుజారా విలువ ఏంటో తెలియజేస్తోంది. టీమిండియా నయా వాల్‌గా జిడ్డు బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్ల సహనాన్ని పరీక్షించిన పుజారా.. తాను బాగా ఇబ్బంది పడిన బౌలర్ల పేర్లను తాజాగా వెల్లడించాడు. సౌతాఫ్రికా దిగ్గజ పేసర్లు డేల్ స్టెయిన్, మోర్నీ మోర్కెల్‌తో పాటు ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్, ఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ అండర్సన్ బౌలింగ్ తనకు చాలా కఠినంగా అనిపించేదని పుజారా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. 'నా కెరీర్‌లో నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్లు .. డేల్ స్టెయిన్, మోర్నీ మెర్కెల్, జేమ్స్ అండర్సన్, ప్యాట్ కమిన్స్.'అని పుజారా చెప్పుకొచ్చాడు. తనకు నచ్చిన అత్యుత్తమ కెప్టెన్ ఎవరు అని ప్రశ్నించగా సమాధానం చెప్పేందుకు నిరాకరించాడు. 'అత్యుత్తమ కెప్టెన్ ఎవరా అని ఒకరి పేరు చెప్పడం కష్టం. ధోనీ భాయ్ సారథ్యంలో నేను నా కెరీర్ ప్రారంభించాను. విరాట్ కోహ్లీ, రోహిత్ సారథ్యంలోనూ ఆడాను. ఐపీఎల్‌లో సౌరవ్ గంగూలీ సారథ్యంలో ఆడే అవకాశం కూడా దక్కింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2020-21లో అజింక్య రహానే సారథ్యంలో కూడా ఆడాను. ప్రతీ కెప్టెన్‌కు వారి సొంత బలాలు ఉన్నాయి. అందరి సారథ్యాన్ని నేను ఆస్వాదించాను.'అని పుజారా చెప్పుకొచ్చాడు.

## జకోవిచ్, సబలెంకా శుభారంభం


**పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ లో జకోవిచ్ విన్**

**సబలెంకా చేతిలో రెబెకా మసారోవాను చిత్తు**

**రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన అరెనా సబలెంకా**

**తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన మెద్వెదేవ్**

**బెంజమిన్ బోంజి చేతిలో ఘోర పరాజయం**



ప్రతిష్టాత్మక గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో స్టార్ ప్లేయర్స్ నొవాక్ జకోవిచ్, అరెనా సబలెంకా, ఎమ్మా రాడుకా శుభారంభం చేశారు. 13వ సీడ్ డేనియల్ మెద్వెదేవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఈ రష్యా ఆటగాడు ఇంటిదారి పట్టాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 7-6(7/3), 6-2 తేడాతో విజయం సాధించారు. రెండో సెట్‌లో జకోవిచ్ కాస్త తడబడినప్పటికీ.. తన అనుభవాన్ని ఉపయోగించి గట్టెక్కాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో జకోవిచ్.. అమెరికా ప్లేయర్ జాకరీ స్వ్జాతో తలపడనున్నాడు.మాజీ ఛాంపియన్ రష్యా టెన్నిస్ స్టార్ డానిల్ మెద్వెదెవ్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఫ్రెంచ్ ఆటగాడు బెంజమిన్ బోంజి చేతిలో 6-4, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఇతర పురుషుల సింగిల్స్ విభాగంలో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) గెలుపు బోణీ కొట్టాడు. ఇతర పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో షెల్టన్ 6-3, 6-2, 6-4 తేడాతో ఇగ్నాసియో బుసె(పెరూ)ను ఓడించాడు. 16వ సీడ్ జాకుబ్ మెన్‌సిక్(చెక్ రిపబ్లిక్)7-6/(7/5), 6-3, 6-4తో నికోలస్ జారీ(చిలీ)పై, 18వ సీడ్ డేవిడోవిచ్ ఫొకినా(స్పెయిన్) 6-1, 6-1, 6-2తో అలెంగ్జాండర్ షెవ్‌చెంకో(కజకిస్థాన్)పై నెగ్గి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు.మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అరెనా సబలెంకా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన తొలి రౌండ్‌లో సబలెంకా 7-5, 6-1 తేడాతో స్విస్ టెన్నిస్ స్టార్ రెబెకా మసారోవాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో రష్యాకు చెందిన పోలినాకు డెర్మెటోవాపై విజయం సాధించారు. 2021 యూఎస్ ఓపెన్ విజేత ఎమ్మా రాడుకా 6-1, 6-2తో ఇనా షి బవోరా (జపాన్)పై గెలుపొందింది. 62 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రాడుకా రెండు ఏస్‌లు సంధించింది. మరోవైపు షిబహారా ఐదు డబుల్ ఫాల్ట్‌లతో పాటు 36 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
8 కరీంనగర్ మంగళవారం 26 ఆగస్టు 2025







# పరదాలో తప్పులు వెదకడం సరికాదు

## నటి అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు.

సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట్ సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.



# వార్-2కు భారీ నష్టాలు తప్పవా? కాస్ట్లీ మిస్ ఫైర్ ఇదేనా?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ రీసెంట్‌గా వార్-2 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఆ సినిమాతోనే బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్, క్రేజీ బ్యూటీ కియారా అద్వానీ లీడ్ రోల్స్ లో నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా ముఖ్య పాత్రల్లో నటించారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన వార్-2ను యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ పై నిర్మాత ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్ తో నిర్మించారు. యష్ రాజ్ స్పై యూనివర్స్ లో భాగంగా 2019లో వచ్చిన వార్ చిత్రానికి సీక్వెల్ గా రూ.400 కోట్లతో రూపొందించినట్లు సమాచారం. ఆగస్టు 14వ తేదీన గ్రాండ్ గా వరల్డ్ వైడ్ గా సినిమాను రిలీజ్ చేశారు. అయితే రిలీజ్ కు ముందు క్రియేట్ చేసిన అంచనాలను మాత్రం సినిమా మాత్రం అందుకోలేకపోయింది. అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే జరిగినా.. మొదటి రెండు రోజులు సాలిడ్ వసూళ్లను రాబట్టింది. ఆ తర్వాత కలెక్షన్స్ మాత్రం పడిపోయాయని చెప్పాలి. దీంతో సినిమాకు భారీ నష్టాలు వచ్చినట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వార్-2 మూవీ ఫస్ట్ వీకెండ్ కల్లా రూ.174 కోట్లు సాధించింది. ఆ తర్వాత తొలి సోమవారం నాటికి వసూళ్లు పడిపోయాయి. కలెక్షన్లు సింగిల్ డిజిట్ లకు పరిమితమయ్యాయి. ఇప్పుడు రెండో ఆదివారం నాటికి రూ.6.5 కోట్లకు వసూళ్లు పడిపోయినట్లు ట్రేడ్ పండితులు స్నాక్నిల్క్ ఇటీవల అంచనా వేయగా, ఇప్పుడు వైరల్ గా మారింది. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద వార్-2 రూ.221 కోట్లను వసూలు చేసినట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లు దాటిందని సమాచారం. దీంతో బ్రేక్ ఈవెన్ టార్గెట్ కు సినిమా చాలా దూరంలో ఉంది. అంత ఈజీగా వసూలైనట్లు కనిపించడం లేదు. వార్ మూవీతో పోల్చుకుంటే పరిస్థితి దారుణంగా ఉందనే చెప్పాలి. రూ.150 కోట్లతో నిర్మించిన వార్ మూవీ రూ.53 కోట్లతో ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా రూ.471 కోట్లు వసూలు చేసింది. భారీ లాభాలను తెచ్చిపెట్టింది. కానీ ఇప్పుడు వార్-2 లాభాలు కాదు.. నష్టాలు తెచ్చేలా ఉంది. %=ఖీ% స్పై యూనివర్స్ లో ఇప్పటివరకు అత్యంత కాస్ట్లీ మిస్ ఫైర్ మూవీగా వార్-2 నిలిచేలా కనిపిస్తుంది. మరి ఫుల్ రన్ లో ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిస్



కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి. టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంచైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# అందాల ఎల్లోరా శిల్పంలా...!

బాలీవుడ్‌లో ఎన్నో సినిమాల్లో ముఖ్య పాత్రల్లో నటించడంతో పాటు, పలు ప్రత్యేక పాటల్లో తన అందాలతో అలరించిన ముద్దుగుమ్మ నోరా ఫతేహి. హిందీ ప్రేక్షకులను మాత్రమే కాకుండా సౌత్‌లోనూ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల్లోనూ మంచి ఆధరణ, అభిమానం సొంతం చేసుకున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందాల ఫోటోలను షేర్ చేయడం ద్వారా మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా నోరా ఫతేహి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఆకట్టుకుంది. నోరా ఫతేహి తాజాగా ఒక మ్యూజిక్ వీడియోలో నటించింది. ఆ వీడియో షూటింగ్ సందర్భంగా సెట్స్ లో తీసిన ఫోటోలు అంటూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈ ఫోటోలను ముద్దుగుమ్మ షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది.

ఓహ్ మామా టెటెమా.. అంటూ సాగే పాటలో నోరా ఫతేహి అందంతో పాటు, డాన్స్ ప్రతిభ ను కనబర్చి కన్నుల విందు చేసింది. తక్కువ సమయంలోనే 20 మిలియన్ వ్యూస్‌ను దక్కించుకోవడం ద్వారా నోరా ఫతేహి క్రేజ్ ఏంటో చెప్పకనే చెప్పింది. కన్నుల విందు చేసే విధంగా ఉన్న ఈ పాటలో నోరా ఫతేహి విభిన్నమైన అల్ట్రా మోడ్రన్ డ్రస్‌లు వేయడంతో పాటు, స్కిన్ షో చేసింది. అందంతో పాటు, డాన్స్ కలగలిపిన ఈ పాటతో నోరా ఫతేహి ఒక్కసారిగా తనవైపు అందరి దృష్టిని తిప్పుకుంది. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం కామన్‌గా చూస్తూ ఉంటాం. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా నోరా ఫతేహి ఆకట్టుకుంది. నడుము, నాభి అందం చూపించడం ద్వారా కవ్విస్తున్న ఈ అమ్మడు నిజంగా ఎల్లోరా శిల్పం అన్నట్లుగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్, పరిణీతీ చోప్రా




ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా - పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్లా'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
26 ఆగస్టు 2025


# ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో తాగునీటి కష్టాలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నేతలు .తిరుపతి జిల్లా కలెక్టర్ కి వినతి ప్రత్రం తిరుపతి జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మౌళిక సదు-పాయాల కొరకు ప్రభుత్వం ఇటీవల మహిళలకు పంపిణీ చేసిన తల్లికివందనం పథకంలో రూ.2 వేలు కట్ చేసుకుని పంపిణీ చేసినమాట వాస్తవం. అయితే ప్రభుత్వ రంగ విద్యాసంస్థల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ఆ నిధులు ఎక్కడా ఇవ్వడం లేదన్నట్టుగా తెలుస్తోంది. చంద్రగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో తాగునీటి ఇబ్బందులు వల్ల కాలేజీ పిల్లలు నిత్యం వాటర్ క్యాన్లను మోసుకుని వెళ్లే పరిస్థితిని దానికి ఉదాహరణగా చెప్పవచ్చు. అలాగే కాలేజీలతో పాటు పాఠశాలల్లో మరుగుదొడ్లు సరిగా లేక పోవడం, తలుపులు విరిగిపోయి వుండటం, మరుగుదొడ్లు పాచిపట్టి అంటు వ్యాధులు ప్రబలే విధంగా కనిపిస్తుండటం మా పరిశీలనలో తేలింది. ఒక్క చంద్రగిరి నియోజకవర్గంలోనే విద్యాసంస్థల పరిస్థితి ఇలా ఉంటే తిరుపతి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ల నిర్వహణ తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి ప్రభుత్వ వైఫల్యాలను బయటకు తెస్తామన్న భయంతోనే ప్రభుత్వం విద్యా సంస్థల్లోకి విద్యార్థి సంఘాలను నిషేదిస్తూ జీ.ఓ తెచ్చిందని, సమస్యలను ఎత్తి చూపినపుడు పరిష్కరించుకుంటే ప్రభుత్వానికి మంచి జరుగుతుందని, అలా కాకుండా నియంత పాలనతో చీకటి జీ.ఓలు తెస్తే కాలగర్భంలో కలసిపోక తప్పదు. జిల్లా పరిపాలన అధికారిగా తమరు ఈ దుర్భర పరిస్థితులను గమనించి విద్యాసంస్థల్లో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాముకార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి మండల అధ్యక్షులు గూడూరు రఫీ,యశ్వంత్ రెడ్డి,హరీష్,చిత్తూర్ జిల్లా కరియవర్గ సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ,నరేశ్ ,ప్రదీప్ కుమార్ ,శేష రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

# పుట్టపాకలో నేతన్న యాత్ర, చేనేత వస్త్రాలతో ఫ్యాషన్ షో

- **చేనేతల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది-కమర్థపు మురళి.**
- **ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ చేనేతలకు వర్తింపజేయాలి-బోల్లా శివ శంకర్**




**నేటి సాక్షి ప్రతినిధి ఆగస్టు 25 :** అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేతన్న యాత్రకు అనూహ్యస్పందన లభించింది.. అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం చేనేత జాతీయ ఇంచార్జ్ బొల్లా శివశంకర్, నేతృత్వంలో, ఏబిపీఎస్, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం,, మహిళా ప్రధాన కార్యదర్శి, చిలువేరు సునీత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కమర్తపు మురళి, రామచంద్రరావు, మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, రాజకీయ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక, లు యాదాద్రి జిల్లా మునుగోడు నియోజకవర్గం, నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులు చేస్తున్న చేనేత పరిశ్రమ తయారీ విధానాన్ని పరిశీలించి, వారి యోగక్షేమాలను తెలుసుకొని, చేనేత పరిశ్రమకు చేనేతలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, చేనేత చేయూత చేనేత భీమా, త్రిఫ్ట పథకాల, వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుట్టపాక అంబేద్కర్ చౌరస్తా నుండి , పద్మశాలి చేనేత భవనం వరకు పద్మశాలి చేనేత ర్యాలీ నిర్వహించి, పద్మశాలీల ఐక్యత ను చాటుకున్నారు... ఈ సందర్భంగా చేనేత విభాగంలో జాతీయ అవార్డులు అందుకున్న చేనేత కార్మికులను ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా బోల్ల శివ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు వెంటనే ఒక లక్ష రుణమాఫీ చేయాలని రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులందరికీ జియో ట్యాగ్ కల్పించాలని, అర్హులైన ప్రతి కార్మికునికి చేనేత పెన్షన్ అమలు చేయాలని, చేనేత సహకార సంఘ%శీ% ఎన్నికలు వెంటనే నిర్వహించాలని,, కేంద్ర ప్రభుత్వం విధించిన ఐదు శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత ఉత్పత్తుల వ్యాపారాల లబ్ధి కోసం ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని, ఉత్పత్తులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలని కోరారు, పద్మశాలీలకు హ్యాండ్లూమ్ కార్పొరేషన్ , పవర్లూమ్ కార్పొరేషన్, పదవులు వెంటనే కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, చేనేత ఉత్పత్తులను కార్మికులను ఆదుకోవడానికి అన్ని ప్రభుత్వ దేవాలయాల్లో చేనేత దుస్తులు ధరించే విధంగా ప్రభుత్వం ఒక గైడ్లైన్స్ ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు, దేశంలోనే రాష్ట్రంలోనే అత్యంత జనాభా కలిగిన పద్మశాలిలకు రాజకీయ పదవుల్లో సరైన న్యాయం కల్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు, రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.. రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ పద్మశాలి చేనేతలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో వినూత్న పథకాలు అమలు చేస్తున్నదని, పేర్కొన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రత్యేక చొరవతో,చేనేత కార్మికుల జీవనోపాధికి, నేతన్న భరోసా, చేనేత భీమా, నేతన్న పొదుపు, త్రిఫ్ట పథకలతో పాటు.. ఎన్నో పథకాలు చేనేతల కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, మార్చి నెలలో పద్మశాలీల ఐక్యత సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి, చేనేత కార్మికులకు 33 కోట్ల రుణమాఫీని, చేయించిన ఘనత, పద్మశాలి సంఘానికి దక్కిందని ఆయన పేర్కొన్నారు, 680 కోట్లతో రాష్ట్రంలోని 63లక్షల డ్వాక్రా మహిళలకు ఒక కోటి 28 లక్షలు చీరలు. పంపిణీలో భాగంగా (రెండు చీరల), 8 కోట్ల మీటర్లు సిరిసిల్ల పద్మశాలి చేనేతల తయారీకి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, రాష్ట్రంలోని పద్మశాలీల సంక్షేమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు, రాష్ట్రంలో 15 లక్షలు ఉన్న చేనేత పద్మశాలి లకు రానున్న స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,, చేనేతల సంక్షేమం వారి అభివృద్ధి కోసం, చేనేత కార్మికుల లబ్ధి కోసం, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసే విధంగా పాటుపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.. ఏబిపిఎస్ యూత్ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్,, టి పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు, చిక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చేనేతలకు గుదిబండగా మారిన జిఎస్టిని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు, చేనేత భరోసాను,, సహకార సంఘ ఎన్నికలను, కార్పొరేషన్ పదవులను వెంటనే ప్రభుత్వం, ప్రకటించాలని వారు పేర్కొన్నారు. ఏబిపిఎస్ మహిళ ప్రధాన కార్యదర్శి, చిలువేరు సునీత, టిపిపిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటక రూప,రాష్ట్ర రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవళిక, లు మాట్లాడుతూ, నేతన్న భరోసా యాత్రలో భాగంగా, చేనేత కార్మికుల, బతుకు చిత్రాలను స్వయంగా చూశామని, వారు చీరల తయారీ కోసం, వారు, చేస్తున్న పనితనాన్ని, శ్రమకు తగ్గ ప్రతిఫలాన్ని అడిగి తెలుసుకున్నారు, చేనేతల సంక్షేమం కోసం రాష్ట్రంలోని 33 జిల్లాలలో నేతన్న యాత్రను చేపట్టి ఈ యాత్రను దేశవ్యాప్తంగా చేసేందుకు, మహిళలంతా దేశవ్యాప్త పర్యటన చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నారాయణగూడ నుండి చేపట్టిన బస్సు యాత్ర, చౌటుప్పల్, నారాయణపూర్ లో, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పుట్టపాక చేరుకున్న అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతన్న యాత్ర ర్యాలీ,చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముందు, మార్కండేయ, కొండ లక్ష్మణ్ బాపూజీ, చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మహిళల ఫ్యాషన్ షో ఎంతో ఆకట్టుకుంది వివిధ చీరకట్టులో మహిళలు చేసిన విన్యాసాలను, రాంప్ వాక్ ను అక్కడికి విచ్చేసిన పద్మశాలి చేనేతలంతా ఆసక్తిగా తిలకించారు ఈ కార్యక్రమంలో ఏబిపిఎస్ మహిళ ప్రధాన కార్యదర్శి చిలువేరు సునీత,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, టీపీపీఎస్ రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక,, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సామల విజయలక్ష్మి, యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్క వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు, సామల భాస్కర్,బింగి వైకుంఠం, జిల్లా మహిళా అధ్యక్షురాలు, గజం పుష్పలత, పుట్టపాక గ్రామ అధ్యక్షులు, గజం హనుమంతు, గజం సత్యానారాయణ, కార్యదర్శి గజం వెంకటేశ్వర్లు, కోశాధికారి, ఐటి పాముల శంకర్, రాపోలు బాలసుబ్రమణ్యం, మాజీ ఉపసర్పంచ్ వర్కాల చంద్రశేఖర్,డాక్టర్స్ విభాగం ప్రధాన కార్యదర్శి, "డా"సమత, కల్లేపల్లి తిరుమల, బొడ్డు అశ్విత, చిలువేరు సునీత ల, బాసాని పద్మ ,లక్ష్మీ బండారు, విశ్వ రేఖ మిరియాల, బిల్లా దీపిక కొక్కుల విజయలక్ష్మి, ఐటి పాముల స్రవంతి, రాపోలు హేమలత, గుంటక రూప, నోముల రేఖ, మాదూర్ శశికళ, ,వర్ణ లీల, గుత్తి పూర్ణిమ, వాణి, కృష్ణ సంతోషి, సమత, సబ్బని సంధ్య, రమాదేవి, చిక్క భారతమ్మ, తదితరు పెద్ద ఎత్తున మహిళలు నేతన్నలు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
- **కోటి రూపాయల నగదు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్**

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 25 :** రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ కోరడం జరిగింది. గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో 5 గురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే అన్నారు. మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ లకు సహాయం అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడం జరిగింది.అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని ముఖ్యమంత్రి



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలు పెట్టుకోండి

## సీఐ సాయి రమణ



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 25 :** వినాయక మండపాలు పెట్టుకోండి ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా చూసుకోండి,అంటూ సీఐ సాయి రమణ, ఎస్సై గోవర్ధన్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నల్లబెల్లి మండలంలోని గ్రామ ప్రజలు వినాయక విగ్రహాల మండపాలు అన్ని షరతులతో ఆన్లైన్ పర్మిషన్లతో పేర్లు నమోదు చేసుకుని, పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకొని. విద్యుత్ అధికారుల షరతులతో, మండపాలు నిర్మించుకోవాలంటూ, రోడ్డుకు మధ్యలో కాకుండా ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా సురక్షిత ప్రాంతాలలో మండపాలు నిర్మించుకోవాలంటూ తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు చూసుకోవాలని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,గ్రామపంచాయతీ సిబ్బందితో సహకరించి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని.చెరువులో దిగి ఈతలు కొట్టడం మునగడం లాంటివి చేయకుండా పోలీసులకు సహకరించాలని. సిఐ సాయి రమణ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గాదంకి మాజీ సర్పంచ్ ఇంట విషాదం

## నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** పాకాల మండలం గాదంకి పంచాయితీ మాజీ సర్పంచ్ బత్తినవారిపల్లి గ్రామానికి చెందిన చొక్కలింగం తండ్రి ఎం.నరసింహులు సోమవారం ఆకస్మికంగా మరణించారు. ఆ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో పాటు పాకాల మండలంకు చెందిన పార్టీ నేతలు, స్థానిక నాయకులు వున్నారు.

# విద్యార్థులకు పద్య పఠన పోటీలు

## గిడుగు రామమూర్తి జయంతి వారోత్సవాలలో...



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** మండలంలోని కమ్మ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్,లో సోమవారం గిడుగు వేంకట రామమూర్తి జయంతి వారోత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పద్య పఠన పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్యం యొక్క భావాన్ని తెలుసుకొని ఆచరించినట్లయితే నిజ జీవితంలో మంచి స్థితికి చేరుకోవచ్చు అన్నారు. అనంతరం రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ (ఎస్ ఎల్ టి ఎ) జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ పద్యం యొక్క పరమార్థాన్ని తెలిపారు. వేమన, సుమతి తదితర శతకాలలోని పద్యాలను రాగయుక్తంగా వినిపించి విద్యార్థులను అలరింపజేశారు. పద్య పఠన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 29న తెలుగు భాషా దినోత్సవం రోజున హెచ్‌ఎం చేతులు మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు విశ్వనాథం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...


# మున్సిపల్ కమిషనర్ కు మెమోరాండం.

**బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ మున్సిపల్ కార్యనిర్వాహణ అధ్యక్షులు సుభాన్ రెడ్డి ఆధ్వర్యంలో**



**నేటి సాక్షి వికారాబాద్ :** వినాయక చతుర్థి పండుగ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి అన్ని వార్డులు, అన్నిటి మండపాల దగ్గర వర్షాల కారణంగా బురదమయంగా, గుంతలుగా ఏర్పడి చాలా ఇబ్బందికరంగా ఉంది. కావున అన్ని మండపాల దగ్గర డస్ట్ వేసి మురుగునీరు తొలగించి పరిశుభ్రంగా ఉంచవలసిందిగా బీ ఆర్ ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ బీ ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుభాన్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, గిరీష్ కొఠారి, కిషోర్, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డికి ఘన నివాళులు



**నేటి సాక్షి ఉప్పల్, ఆగస్టు 25 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పి.ఏ. జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్ర రెడ్డి ఇటివల చనిపోయిన విషయం తెలిసి వారి గ్రామం తిర్మలాపూర్ నాగర్ కర్నూల్ జిల్లా వెళ్లి వెల్దండ రాంచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొని యాడారు. జైపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకం గా పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి , చైర్మన్ ఫయీమ్ , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి , పీసీసీ మాజీ యూత్ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ , రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు , బరంపేట కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని రామచంద్రారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

# భళా వెదురు గణపతి



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన ఊరే నర్సయ్య తన కళా నైపుణ్యంతోవెదురుతో గణపతిని తయారు చేసి అబ్బుర పరిచాడు. చాలా కాలంగా నర్సయ్య తన వెదురు కలపతో అనేక ఆకృతులు తయారు చేసే అలవాటు కలదు. తాజాగా వినాయక నవరాత్రులను పురస్క రించుకొని 10పీట్ల వినాయకుడిని చాల అద్భుతంగా తయారు చేసి మల్లాపూర్ మండలం వివిరావుపేట గ్రామపంచాయతీకి పంపించారు.

# సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 25 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 1 కోటి 10 లక్షల నిధులతో మహబూబ్ నగర్- రాయచూర్ రోడ్డు నుండి పట్టణంలోకి వెళ్లే సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులకు, అలాగే రాయచూర్ వైపు సబ్ వర్క్ పనులకు సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన పలువురు నాయకులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్
- ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నెని ఫణింద్ర ఆధ్వర్యంలో..



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 25 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై దేశ భద్రత, అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యమని ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫణిందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ న్యూశాంతి నగర్ , సత్యనగర్ గాంధీనగర్ కు చెందిన పలువురు నాయకులకు, యువకులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మొగిలిపాక అరుణ్ ,అనబోయిన రాజేందర్ సేనిగారం అభిరాం పుట్టల రవితేజ అనబోయిన సాయి వారి అనుచరులు 54 మందియువకులను బిజెపి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి సీనియర్ నాయకులు ధర్మ రెడ్డి డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ , ఉపాధ్యాక్షులు భవిష్ ప్రసాద్, సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా, డివిజన్ కోశాధికారి దువ్వల రమేశ్ , అంజి రెడ్డి ఆడెపు రమేష్ వెంకట్ నవీన్ జైరాం నిశాంత్ ఉదయ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఆధ్వర్యంలో శాంతి సమావేశం



**నేటి సాక్షి జిన్నారం :** గణపతి నవరాత్రులను శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకునేలా ఏర్పాటు చేసుకోవాలని బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం. రవీందర్ రెడ్డి సూచించారు. సోమవారం కెబిఆర్ కాలనీలోని సాయి బాబా దేవాలయంలో స్థానికులతో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యాలు కలిపిస్తుందని, నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడి ఆ సదుపాయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని చెప్పారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యం లేకుండా వినాయక నవరాత్రులు నిర్వహించుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు మండపాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు స్వీయ నియంత్రణ చేయాలని అన్నారు. బొల్లారం మున్సిపల్ రెవిన్యూ అధికారి నరసింహులు మాట్లాడుతూ నిమజ్జనానికి మున్సిపల్ శాఖ తరుపున ప్రాంతంలో అన్ని ఏర్పాట్లు చేసామని, ఎలాంటి అసౌకర్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బొల్లారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్లు దశరథ్,కిష్టా రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, స్థానిక నాయకులు శేషా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ పరిధిలోని వినాయక కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ హిత గణపతి విగ్రహాల తయారీ

**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 25 :** కాబోయే పర్యావరణ సమృద్ధికి చౌకగా, పర్యావరణ హిత గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమం నల్లబెల్లి కేజీబివి పాఠశాలలోని ప్రధాన ఉపాధ్యాయురలు ఆవుల సునీత, కో క్లబ్ ఇన్చార్జ్ ఆర్, జమునారాణి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. విధానం: విద్యార్థులు సహజమైన రంగులు, మట్టి, గోధుమ పిండి, పసుపు, విత్తనాలతో గణేష్ విగ్రహాలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ వంటివి ఉపయోగించకుండా శుద్ధమైన, ప్రకృతి హితం గల పదార్థాలు వాడటం ప్రధాన ధ్యేయం. ప్రధాన సందేశం: ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణేష్ను తయారు చేయడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించడం. మన సంప్రదాయాలను కాపాడుకుని, ప్రకృతి పరిరక్షణకు ముఖ్యమైన ప్రాధాన్యం ఇవ్వాలి. మన సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణ మీద కూడా మనం శ్రద్ధ చూపాలి. విద్యార్థుల సంకల్పం: పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత




అని విద్యార్థులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వండి



- టిడిఆర్ బాండ్లు అర్హులైన వారికి ఇస్తున్నాం.
- గ్రామాలనుంచి వచ్చే ఆదాయం గ్రామాభివృద్ధికే ఖర్చు చేయాలి.
- శెట్టిపల్లి భూముల సమస్య త్వరలో పరిష్కారం...
- ఆదాయం పెంపుదలకు కొత్త లే అవుట్స్ ఏర్పాటు..
- పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ.

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి, ఆగస్టు 25 : ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం ఉదయం తుడా కార్యాలయంలో నగరపాలక సంస్థ ,తుడా అధికారులతో అభివృద్ధి పనులు, ప్రజలకు కల్పించాల్సిన వసతులపై మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. తుడా టవర్స్ , ప్లాట్స్ , దుకాణాల పై వచ్చే అదాయ, వ్యయాలపై తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, వి.సి., జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ లో పారిశు ద్ధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కార్మికులకు కల్పించాల్సిన వసతులపై కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. టౌన్ షిప్ లను అభివృద్ధి చేసి తుడా ఆదాయాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. తుడా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అన్నారు. పక్కా ప్రణాళికతో ముందుకెళ్లి లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించే నివేదికలను ఇవ్వకుండా వాస్తవాలను వివరించి, ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. నెల్లూరు తరహాలో తిరుపతిలో కూడా రోడ్ల శుభ్రతకు స్వీపింగ్ మిషన్ లను వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్లు కృష్ణా రెడ్డి, శ్యాంసుందర్, ఈ.ఈ.లు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
26 ఆగస్టు 2025


# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 41 వినతులు

## అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 41 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 9 మంది తమ సమస్యలు తెలుపగా, 34 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. శ్రీనివాసపురం లో వీధి దీపాలు వెలగడం లేదని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా ప్రైవేట్ స్కూల్ లో పేరు వస్తోంది సరి చేయించాలని, రాయలవారి వీధి, శ్రీనగర్ లో తరచూ యూడీస్ బ్లాక్ అవుతోంది మరమ్మత్తులు చేయాలని, హమీద్ నగర్ లోని ఖాళీ స్థలం శుభ్రంగా చేయకపోవడంతో పాములు వస్తున్నాయి శుభ్రం చేయించాలని, కొత్తపల్లి నందు సీసీ రోడ్లు వేసి, త్రాగునీరు సరఫరా చేయాలని, వికలాంగ పింఛన్లు ఇప్పించాలని, ఐ ఎస్ మహల్ సమీపంలో రోడ్లపై చెత్త వేస్తున్నారని, మా స్థలంలో కంచి రాము అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నాడు అడ్డుకోవాలని, బృందావన్ అపార్ట్మెంట్, అమర రాజా అపార్ట్మెంట్ వారు యూడీస్ నీరు పొలాల్లోకి వదిలేశారు సరి చేయించాలని, ఆటోనగర్ వెళ్ళే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా చెత్త వేస్తున్నారు అడ్డు కోవాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు రవి, ఏసిపి మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# గణపతి పప్పా మోరియా-విక్రయానికి గణనాథులు సిద్ధం





- 27 నుండి వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- మండపాలలో కొలువుదీరనున్న గణనాథులు
- నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు
- దేవరకద్రలో వినాయక విగ్రహాల కొనుగోళ్ళతో సందడి

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 25 :** మహబూబ్ నగర్ జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాల కోసం విక్రయానికి గణనాథులు సిద్ధమయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకొని విభిన్న రూపాలలో గణనాథుల ప్రతిమలు కొనుగోలు చేయడానికి ముస్తాబయ్యాయి. అందులో భాగంగానే మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర కు రాజస్థాన్ నుంచి గత కొన్నేళ్ల క్రితం బతుకుదెరువు కోసం పలు కుటుంబాలు వచ్చి రకరకాల గణనాథుల ప్రతిమలు తయారుచేసి విక్రయించి ఉపాధి పొందు తున్నారు. అందులో భాగంగానే విక్రయానికి గణనాథుల ప్రతిమలను సిద్ధం చేశారు. వీరు పాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల తయారీ పై ఆధారపడి దేవరకద్ర కు వచ్చి జీవనోపాధి పొందుతున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా విక్రయానికి వివిధ రకాల రకాల గణనాథుల ప్రతిమలను గత ఆరు నెలల ముందు నుంచే వారు సిద్ధం చేశారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గుడారాలను వేసుకొని వారు తయారు చేసిన రకరకాల గణనాథుల ప్రతిమలను విక్రయానికి ఉంచారు. వీరు తయారు చేసిన గణనాథులు వివిధ రూపాలలో ఎంతో ఆకర్షణగా ఉన్నాయి. వీరు తయారుచేసిన గణనాథులు రెండు అడుగుల నుంచి 12 అడుగుల వరకు ఉన్నాయి. ఈనెల 27న వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణనాథుల విక్రయాల కేంద్రాల వద్ద విగ్రహాలకు తుదిమెరుగులు దిద్దే పనులను వారు పూర్తి చేశారు. దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు విగ్రహాలను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రాజస్థానీయులు తయారుచేసిన గణనాథులు సైజును బట్టి విక్రయాల ధరలు ఉన్నాయి. విగ్రహాలు కావలసినవారు ఇదివరకే ఆయా గ్రామాలలోని ఉత్సవ కమిటీలు, భక్తబృందాలు బుకింగ్ చేసుకుంటున్నారు. దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు ఇంతవరకు గణనాథుల ను కొనుగోలు చేయడానికి మహబూబ్ నగర్ తదితర పట్టణ ప్రాంతాలకు వెళ్లేవారు. ఇప్పుడు ఆ గణనాథులు దేవరకద్రలోనే కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉండడంతో వాటిని ఇక్కడే కొనుగోలు చేస్తున్నారు. దీంతో విగ్రహాల కొనుగోలుకు ఆయా ప్రాంతాలకు వెళ్లే సమస్యకు ఇకమీదట చెక్ పడింది. వినాయక చవితిని పురస్కరించుకొని దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో ప్రత్యేక సెట్టింగ్లు, విద్యుత్ దీపాలు, పచ్చదనం కనువిందు చేసేలా మండపాలను ముస్తాబు చేసుకుంటున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. దీనికిగాను వినాయక మండపాలకు ఆన్ లైన్ తప్పనిసరిగా విధించారు. గణనాథుల మండపాలపై పోలీసులు ఈ ఏడాది ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రతపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.వినాయక చవితి వేడుకలకు సమయం దగ్గర పడడంతో గణనాథుల కొనుగోళ్ల మండపాలు భక్తులతో కిటికీట లాడుతున్నాయి.

# హత్యా చేసిన మహేందర్ రెడ్డి కఠినంగా శిక్షించాలి



- భార్యను కుల దురంకర హత్యా చేసిన మహేందర్ రెడ్డి అతడిని సహకరించిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.
- ఐద్వా మహిళా సంఘం కెవిపిఎస్, కే ఏన్ పి ఎస్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రభుత్వానికి డిమాండ్.

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సాత్విక కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘల నాయకులు మాట్లాడుతూ 18నెలల క్రితం ఒకే గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి, సాత్విక యాదవ కులానికి చెందినవారు కులాంతర వివాహాము చేసుకొనీ 18నెలలుగా హైదరాబాద్ లో నివాసం ఉంటూ ఇద్దరు ప్రవేటు జాబ్ లు చేసుకుంటున్నారు. ఈమధ్యలో భార్య సాత్విక గర్భవతి కావడంతో మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు తెలిపారు. భార్య గర్భవతినీ తీపించాలని సత్వికను అనేక రకాల ఇబ్బందులు పెట్టీనారు. భార్య సాత్విక వినకపోవడంతో ఇతర కులం అమ్మాయికి పుట్టిన పిల్లలు మనకు వద్దని మహేందర్ రెడ్డి కుటుంబసభ్యులు ప్లాన్ చేసి, పథకం ప్రకారం భార్యను హత్య చేసి ముక్కలు, ముకాలు చేసి ముసి నదిలో వేశారని అన్నారు.. ఈ ఘటనకు పాల్పడిన మహేందర్ రెడ్డినీ అతని సహరించిన వ్యక్తుల పైన కుటుంబ సభ్యులపై కుల దూరంకర హత్య పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, అన్నారు. ప్రభుత్వం వెంటనే సాత్విక అమ్మ,నాన్న తమ్ముడు, చెల్లెలికి పోలీస్ రక్షణ కల్పించాలి. ప్రభుత్వం కోటి రూపాయలు, 5ఎకరాల భూమి ఇవ్వాలని, రాష్ట్ర మహిళా కమిషన్ కామారెడ్డి గూడ గ్రామానికి వచ్చి బాధితులకు అండగా నిలవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.లేని ఎడల రాష్ట్ర ,జిల్లా వ్యాపితంగా ఆందోళనలు చేస్తామని ప్రభుత్వ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. చంద్రప్ప,ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అనసూయ, కేవీపీస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, నర్సింలు,రాజు,శ్రీనివాస్ అనంత,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన

## యూత్ కోసం 2కె రన్



**నేటి సాక్షి,మంచిర్యాల :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆదేశానుసారం డాక్టర్ సుధాకర్ నాయక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎయిడ్స్ అండ్ లెప్రసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బాలుర పరిషత్ పాఠశాలల యూత్ కోసం హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం 2కే రన్ నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇట్టి కార్యక్రమాన్ని బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి జెండా ఊపి ప్రారంభించినారు.అలాగే వారికి హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కలిగించి వారి వారి గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరడమైనది అదేవిధంగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన పిచ్చి కార్యక్రమాలు కార్మెల్ పాఠశాలలో నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నీలిమ కోఆర్డినేటర్ హెచ్ఐవి ఎయిడ్స్ డాక్టర్ శివ ప్రతాప్ డాక్టర్ ఫాతిమా అల్లాడి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు సిహెచ్ఓ ఐసిటిసి ఎన్జీవోలు పాల్గొన్నారు

# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో రైతులకు వైఎస్ఆర్ శాఖ రాయికల్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్వంలో సోమవారం గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పంట ఎదుగుదలకు యూరియాను అధిక మొత్తంలో చల్లడం జరుగుతుందని. వినిమయ సామర్థ్యం 30శాతం కన్నా మించి ఉండకపోవడం దీనికి ప్రత్యామ్నయంగా వినిమయ సామర్థ్యం ఎక్కువగా ఉన్న నానో యురియాను రైతులు తమ పంట పొలాలలో పంటదశ 20, 25 రోజుల తర్వాత పిచికారి చేయాలని కోరారు. దీంతో రైతులు ఎరువులకు అయ్యే ఖర్చు చాలా వరకు తగ్గించడంతోపాటు పంట తదితర ఎదుగుదలకు తోడ్పాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము రాధఆది రెడ్డి, సొసైటీ చైర్మన్ మహిపతి రెడ్డి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 25 :**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం లబ్ధిదారులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య శిబిరం





**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి రాజేష్,అన్వేష్ ఆధ్వర్యంలో సుంపుటంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నీటిని వేడి చేసి చల్లార్చుకొని తాగాలని సూచించారు.వైద్య శిబిరంలో సూపర్ వైజర్ అపరంజి,హెల్త్ అసిస్టెంట్ ఎమ్.లింగయ్య,ఎఎన్ఎంలు మంజుల,రాజ్యలక్ష్మి,ఆశ శారధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## మన్యంకొండ స్వామి వారిని దర్శించుకున్న తనికెళ్ల భరణి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 25 :** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన పుణ్యక్షేత్రాలలో ఒకటైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని సోమవారం సినీ నటుడు తనికెళ్ల భరణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదల ప్రకారం పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని సినీ నటుడు తనికెళ్ల భరణి దర్శించుకున్నారు. అలాగే హనుమాన్ ద్దాసుల వారి కోనేరు చరిత్రను సినీ నటుడు తనికెళ్ల భరణి దేవస్థానం చైర్మన్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే దేవస్థానం చరిత్రను కూడా తనికెళ్ల భరణికి దేవస్థానం చైర్మన్ వివరించారు. కోనేరు వద్ద హనుమద్దాసుల వారి విగ్రహాన్ని నిర్మించి వారి యొక్క చరిత్రను భక్తులకు తెలియజేయపరిచే తలంపుతో తాను దేవస్థానానికి వచ్చినట్లు సినీ నటుడు తనికెళ్ల భరణి తెలిపారు. దేవాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి శేష వస్త్రంతో ఆయనకు దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెపిఎన్ సిఈ ఇంజనీరింగ్ కళాశాల అధినేత రవికుమార్, భవాని శంకర్, దేవస్థానం ఈవో శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పర్యవేక్షకుడు నిత్యానంద చారిలతోపాటు దేవస్థానం సిబ్బంది, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 8న రాయికల్ మండల పాఠశాలల క్రీడలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ ఎంఆర్సి భవనంలో ఎంఇఓ రాఘవులు అధ్యక్షతన మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల క్రీడల తేదీలను ఖరారు చేశారు. సెప్టెంబర్ 8వ తేదీన అండర్ 14, అండర్ 17బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, 9న అండర్ 14,అండర్ 17 బాలురకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలు, 10వ తేదీన అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఓ.తెలిపారు. ఈ క్రీడలను రాయికల్ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహిహించడం జరుగుతుందన్నారు. అండర్ 14 లో పాల్గొనే విద్యార్థులకు 1.1.2012తర్వాత జన్మించినవారు, అండర్ 71లో పాల్గొనే విద్యార్థులలు 1.1.2009 తర్వాత జన్మించిన వారు జనన ధృవీకరణ పత్రాలతో హాజరు కావలెనన్నారు. మిగతా వివరాలకు క్రిష్ణ ప్రసాద్ పిడి 9440037393ను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో పిడి లు రాజగోపాల్,గంగాధర్, సుజాత, రమేష్, గంగాధర్, కిషోర్,ప్రతాపరెడ్డి, రాజ్ కుమార్,సుప్రియ లు పాల్గొన్నారు.

## సరూర్‌నగర్ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సబితా



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 25:** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సరూర్‌నగర్ డివిజన్‌లో పంజాల అనిల్‌కుమార్ కాలనీ,గాయత్రీ నగర్,వెంకట సాయి నగర్ కాలనీలో శ్రీ అభయాంజనేయ విజయదుర్గ సమేత ఉమామహేశ్వర దేవాలయ ప్రవేశద్వార ప్రారంభోత్సవం మరియు వార్షికోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తో కలిసి మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ వారు సబితా ఇంద్రారెడ్డి ని మెమెంటో, శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు, కాలనీ ప్రజలు, భక్తులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరు

- టీడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేయండి
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
- ఘనంగాకొమురంభీం-ఆసీఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 25** :కొమురంభీం ఆసీఫాబాద్, ఆగస్టు25: రాష్ట్రంలో జర్నలిస్టులకు అండగా నిలిచే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే)ను బలోపేతం చేయడం ద్వారా జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరాటం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. సోమవారం కాగజ్ నగర్ లోని త్రిశూల్ పహాడ్ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టులకు

### అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్

టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ సంఘం బలపడుతుందని, ఈ నేపథ్యంలో కొందరు అవగాహన లోపంతో ఫెడరేషన్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. కొమురంభీం,ఆసీఫాబాద్ జిల్లాలో మరంత సభ్యత్వం పెంచి సంఘాన్ని బలమైన శక్తిగా తయారు చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులందరికీ పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్లు వేస్తూ కాలయాపన చేస్తున్నదని, ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మహాసభలో ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్,శ్రీశైలం,

### జిల్లా నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది. అధ్యక్షుడుగా వొడ్నాల వెంకన్న(సూర్య), ఉపాధ్యక్షులుగా ఫయాజ్(మున్సిఫ్), తెలివార్ మోహన్ (సూర్య ), హర్షద్ అలీ (చార్మినార్ ఎక్స్ ప్రెస్), జిల్లా కార్యదర్శిగా వంగరి ప్రవీణ్ (ప్రజా జ్యోతి), సంయుక్త కార్యదర్శులుగా కడారి శ్రీనివాస్ (ఒమేగా న్యూస్ ), తాజ్ ఖాన్ (సూర్య ), ఇంద్రసేన్ (తెహల్కా పవర్ ), కోశాధికారి గా అన్నబోయిన రాజు (నంది ధాత్రిక ), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేహరాజ్ హుస్సేన్ (హన్స్ ఇండియా), ఏ.నగేష్ (క్యూ న్యూస్ ), నేషనల్ కౌన్సిల్ మెంబెర్ గా ఈర్ల సునీల్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

## రాయికల్లో యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



### బిఆర్ఎస్ మద్దతు

**నేటిసాక్షి, రాయికల్ :** సకాలంలో యూరియా సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, యూరియాను తక్షణం తెప్పించి తమ ఇబ్బందులు తీర్చాలని రైతులు సోమవారం రాయికల్లో రోడ్కెక్కారు. రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చి యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేసారు. రైతులకు పంటకు అవసరమై యూరియాను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాయికల్ శివాజీ విగ్రహం వద్ద రోడ్డుపై రాస్తారోకోకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సుధీర్రావు, ఎఎస్ఐ దేవేంధర్నాయక్లు సిబ్బందితో చేరుకొని ఆందోళన విరమింపజేసారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ కుమార్, మండల కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ , మైనార్టి అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్, శ్రీరాముల సత్యనారాయణ ,నాయకులు సంతోష్ రావు , ఎలుగందుల లింగం గౌడ్ ,ప్రశాంత్ రావు, సుతారి తిరుపతిరెడ్డి, సత్యం గౌడ్, జాన గంగాధర్, చిలుక శ్రీను , భానవత్ వెంకటేష్ ,భూక్య లక్ష్మి,ముద్దం నారాయణ, దారవత్ శ్రీను,రాజేశం,అలుపట్ల లక్ష్మణ్ ,జలపతి రెడ్డి, ఆకుల నరేష్, సంజీవ రెడ్డి, దువ్వక సురేష్, కాయితి సంజీవ్, వినోద్, నరేష్, చిన్నా, గంగారెడ్డి,ఆశాలు,

## టీచర్లందరికి గెజిటెడ్ హెూదా కల్పించాలి

- ఆర్.యు.పి.పి రాష్ట్ర సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్



**నేటిసాక్షి, రాయికల్ :** ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేని గెజిటెడ్ హెూదా ను 24 సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరికి కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. రాయికల్ మండలం ఆలూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండలోజు ఉదయ్ భాస్కర్ ఉద్యోగ విరమణ మహెూత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, చిలుక మర్రి మురళీ మనోహర చారీ, జె గంగనర్సయ్య, యం, బన్న, మోర నరహరి, గాజుల శ్రీనివాస్, తిరుమల మల్లేష్ లు ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రదానం చేశారు. ఉపాధ్యాయ జీవితంలో ఉదయ భాస్కర్చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల్లో హిందిని ప్రవేశపెట్టి తెలుగు, హిందీ పండితులను నియమించాలని కోరారు.

## ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి



- కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసింది
- మహేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు టి.యాదేష్

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 25:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు టి.యాదీష్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్చి అబద్దపు మమీలతో ప్రజలను మోసం చేసినందుకు గాను మండల కేంద్రంతో నిరసన ర్యాలి చేపట్టి ' ఎంపీడీఓ ' కి మేవా రండమ్ ఇవ్వడం జరిగింది. పేదప్రజలకు ఇచ్చిన హరీలు తక్షణమే అమలు చేయాలని వారతీయ జనతా పార్టి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముక్య నాయకులుకార్యక్రమం ముక్య అదిరి విశేపి రాష్ట్ర నారుకులుబీ ప్రేమరాజీయాదవ్. బీజేపీ జాతీయ కారవర్గ సబ్యులు పాపయ్య గౌడ్ రాష్ట మహేశ్వరం నియోజక వర్గ ఇంచారు అందెల శ్రీరాములు యాదవ, రంగారెడ్డి జిల్లా-ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్, చేవెళ్ళ పార్ల మెంట్ కో కన్వీనర్ కే. అనంతయ్య, జిల్లా కార్యదర్శి ఆంజల్లా యాదయ్య, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి 9. సుదర్శన్ యదవ్, రాష్ట్ర ఎస్టి మోర్చ అదికార ప్రతనక మోర్చ రాష్ట్ర నాయకులు పంతునాయక్ జిల్లా కేన్సిల్ మెంబర్ మాదవ చారీల్చి మహిళా వేరు అద్యక్షురాలు మహీశ్వరి, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు మనోహర్ ఎస్టి రాష్ట్ర నాయకులు మోషననాయక్, బీజేవైఎం ముండల అద్యక్షులు శ్రావణ్, మాజి సర్పంచులు, బుగ్గన శంకర్, టీ. అనివాస్, మాణి ఎంపిటిసి కృష్ణనామక భారతీయ జభాతపార్టీ సీనియర నాయకులు భూత అద్యక్షలు, కార్యకర్తలు" పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం
26 ఆగస్టు 2025


# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

## కార్పొరేటర్ బన్నాల

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 25 :** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది చిల్కానగర్ డివిజన్లోని శివాలయం వెనకాల ఇమామ్ గల్లీలో స్ట్రాం వాటర్ డ్రైన్స్ సిసి రోడ్ల కొరకు,చిల్కానగర్ మార్ల మైసమ్మ ఆలయం పక్క వీధిలో సుభద్ర, సత్యవతి గల్లీలో స్ట్రాం వాటర్ డ్రైన్ సిసి రోడ్ల కొరకు ప్రశాంత్ నగర్ రోడ్ నెంబర్ 2 , సిసి రోడ్లకు కళ్యాణపురి మర్రిచెట్టు దగ్గర నుండి కళ్యాణపురి పార్క్ వరకు సిసి రోడ్డు కొరకు బీరప్ప గడ్డ రామాలయం ప్రాంతంలో లైబ్రరీ ఎదురు గల్లీలో అదేవిధంగా లైబ్రరీ వెనకాల అన్నపూర్ణ కాలనీలో సిసి రోడ్లు కొరకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా డివిజన్లోని ఐదు ప్రాంతాలలో ముఖ్యంగా పార్కులలో ఓపెన్ జిమ్ ల ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది.విషాతాత్ ఎన్క్లేవ్ ,అజ్మత్ నగర్ నుండి మల్లికార్జున నగర్ వైపు దారిలో ఉన్న ఇరిగేషన్ నాలాపై



కల్వర్టుకు నిధులు కేటాయిం చాల్సిందిగా కోరడం జరిగింది జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందిస్తూ పైన వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# గాంధీ దార్శనికత సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై సర్టిఫికెట్ కోర్స్



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 25 :** జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ %డ% గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంయుక్త నిర్వహణలో గాంధీ దార్శనికత %డ% సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై స్వల్పకాల సర్టిఫికేట్ కోర్సు ఘనంగా ప్రారంభమైంది. పదిహేను పనిదినాలలో 30 గంటల తరగతులతో ఆగస్టు 25 నుండి – సెప్టెంబర్ 18, 2025 వరకు ఈ కోర్సు జరగనుంది. ప్రిన్సిపాల్ డా కె విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, కోర్సు సమన్వయ కర్తగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా. విశ్వనాధ్ కుమార్ వ్యవహరించనున్నారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకోసం గాంధేయవాదం ఉపకరణం అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా ప్రముఖ గాంధీ పరిశోధకులు, రచయిత, రిటైర్డ్ డైరెక్టర్ గా ప్రసార భారతి కి పనిచేసిన డా. నాగసూరి వేణుగోపాల్ పాల్గొని ప్రసంగించారు. గాంధీయే మార్గమనీ, నవతరానికి ఆదర్శప్రాయుడనీ, సామాజిక మహాపాపాల నిర్మూలన కోసం, నిర్మాణాత్మక కార్యాచరణకోసం యువత ముందువరసలో ఉండాలని కోరారు. పర్యావరణహితమైన, సాదాసీదా జీవనవిధానాలు అవలంబించాలని వారు కోరారు. ఆన్లైన్ లోనూ కోర్సుని ప్రవేశ పెట్టాలని కోరారు. కోర్సు సమన్వయ కర్త జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లడుతూ తాను సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ పొంది ఉండటం, గాంధీ శతజయంతి సందర్భంగా ప్రారంభించబడిన ఎన్ఎస్ఎస్ లో కార్యక్రమ అధికారిగా ఉండటం వలన ఈ అంశం పై జాతీయ స్థాయి సదస్సునీ సర్టిఫికేట్ కోర్స్ నీ, చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు గాంధీ పుస్తక ప్రదర్శన, గాంధీ చిత్ర ప్రదర్శన, విద్యార్థుల గాంధీ వేషధారణ జరిగింది. చిత్రప్రదర్శనని, పుస్తక ప్రదర్శనని ఉప్పల్ మండల విద్యాధికారి, ఉప్పల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి సిబ్బంది, విద్యార్థులు కూడా సందర్శించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.జి.తిరుపతయ్య, డా.ఎన్ రాజశ్రీ, డా.సిహెచ్ సత్యనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ కె.గీత, డా.ఎస్ యమునారాణి, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, స్రవంతి, విజయలక్ష్మి, ఎల్ అనుష తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి
- సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ బగాయత్ లో మహిళలకు మట్టి వినాయకుల పంపిణీ
- ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 25 :** ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఅవుట్ భాగయత్ లో స్వయంభుగా వెలసిన గొప్పల చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో మహిళలకు మట్టి వినాయకుని విగ్రహాలను ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ రహీత సమాజాన్ని నిర్మించాలని జూట్ బ్యాగుల వాడకం చేయాలని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్



ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, న్యూ భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాడిగే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో వృద్ధులు, వికలాంగుల మహాగర్జన



- సెప్టెంబర్-1.న కోరుట్లలో వృద్ధులు, వికలాంగుల మహాగర్జన

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** సెప్టెంబర్ 1న కోరుట్ల పట్టణంలో జరగనున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, బీడీ కార్మికుల 'మహాగర్జన సదస్సు' విజయవంతం కావాలని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్ పల్లి.లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. కోరుట్లలోని చింతలవాడ బీసీ కాలనీలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ.. సభకు ప్రత్యేక ఆకర్షణగా 'పద్మశ్రీ'మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.ఎన్నికల హామీలను గుర్తు చేస్తూ ఆయన మాట్లాడుతూ..వికలాంగుల పెన్షన్ రూ.6,000 ఇవ్వాలి డిమాండ్ చేశారు. మిగతా ఆసరా పెన్షన్లు రూ.4,000 చేయాలని కోరారు.తీవ్ర వైకల్యం గల వికలాంగులకు రూ.15,000 మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు దాటినా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా చట్ట సవరణ ఆర్డినెన్స్ వెంటనే జారీ చేయాలని, అన్ని ప్రభుత్వ శాఖలలో 4 శాతం ఉద్యోగాలను బర్తీ చేయాలని, వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10 లోపు సవరించాలని కోరారు. అలాగే, ఎస్.ఆర్.డి. జి.ఓ. విడుదల చేసి, డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4% రిజర్వేషన్ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి లక్ష్మి, గంధం గంగమని, నూనె లక్ష్మి, టేకు సంధ్య, పాటే సారమ్మ, గుడిసెల పద్మ, రాధ, సుమలత, శోభ, మానస, కావ్య, విజయలక్ష్మి, స్వరూప, తిరుమల, జ్యోతి, సోనియా, సుజాత, దివ్య, చందన, మల్లవ్వ, గట్ల సాయి ప్రసాద్, సిద్ది సురేష్, ఫిరోజ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని పరామర్శించిన..

## పరమేశ్వర్ రెడ్డి దంపతులు



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 25 :** ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి తండ్రి నేతి చంద్రారెడ్డి ఆదివారం మృతి చెందారు, ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి సోమవారం సూభాష్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోపన్నపల్లి సుధాకర్ రెడ్డి,కంది ఆగి రెడ్డి ఆకారపు అరుణ్,తెల్కల మోహన్ రెడ్డి, రమేష్ నాయక్,సల్ల ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరారీలో ఉన్న నేరస్థుల పట్టివేత

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన రహమతి బేగం (49), అలాగే మహమ్మద్ గౌసుద్దీన్ వాజీద్ (55) అనే ఇద్దరు పాత నేరస్థులు కోరుట్ల పోలీసుల వలలో చిక్కారు. 2023లో వీరు కోరుట్ల పట్టణంలోని సుమారు 50 మంది వ్యక్తులలు, వారి కుటుంబ సభ్యుల దగ్గర నుండి కలిపి రూ. 1.10 కోట్లు అప్పుగా తీసుకున్నారు. ఆ డబ్బుతో బట్టల వ్యాపారం ప్రారంభించడంతో పాటు, తమ కొడుకును చదువుల నిమిత్తం లండన్‌కి పంపారు. అనంతరం అప్పుదారుల డబ్బులు చెల్లించకుండా తప్పించుకుని హైదరాబాద్‌లో రహస్యంగా జీవనం గడుపుతున్నారు. ఇదే విషయంపై 2023లోనే కేసులు నమోదైనప్పటికీ అప్పటి నుండి వీరు పరారీలోనే ఉన్నారు. అయితే నిన్న (24-08-2025) కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి ప్రత్యేకంగా హైదరాబాద్‌కు వెళ్లి వీరిని పట్టుకొని కోరుట్లకు తీసుకువచ్చారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# విశ్వహిందూ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**నేటి సాక్షి (బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని మైలారం గ్రామంలో సోమవారం నాడు విశ్వహిందూ పరిషత్ మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జి బండి గంగయ్య మాట్లాడుతూ గోవులను సంరక్షించాలి గోవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బండి గంగయ్య నల్ల గోని మల్లయ్య కరివేద మైపాల్ రెడ్డి బుర్ర మల్లేశం గౌడ్ సుదర్శన్ రెడ్డి బెజ్జం సురేష్ తదితరులు

# ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం పురస్కరించుకుని కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ, సామాజిక సేవకులు, బిజెపి నాయకులు నిమిషకవి నవీన్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. శ్రీ సరస్వతి శిశు మందిరంలో చిన్నారులకు రాతపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబల్ల సుదర్శన్, బండి మురళిగౌడ్, ఏలేటి లింగారెడ్డి, అన్నెల సురేష్, రాహుల్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రామచంద్రపురం మండలంలో కట్ట కింద వెంకటాపురం లో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి మండల అధికారులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలే కాకుండా అనేక అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నది అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలు ఉచితంగా బస్సులలో ప్రయాణించడం ద్వారా మహిళలందరూ సంతోషంగా ఉండారన్నారు. అలాగే ఈ నెల 30వ తేదీ చంద్రగిరిలో నియోజకవర్గ స్థాయిలో జరిగే జరిగే శ్రీ శక్తి సభను విజయవంతం చేయాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు జనార్దన్ చౌదరి, చిత్తూరు పార్లమెంటరీ ట్రెజరర్ ఈతముక్కల ఉమాపతి నాయుడు, బీమా జయశంకర్,అత్తిరాల తేజ, వెంకటేష్, మణి మోహన్, శ్రావణ్ కుమార్,ఎమ్మార్వో మధుసూదన్ రావు, మండల సివిల్ సప్లైస్ డిప్యూటీ తాసిల్దార్ యుగంధర్, మహిళలు పాల్గొన్నారు.

# మంచినీటి వాటర్ ప్లాంట్ ప్రారంభం

## రూ 3 లక్షల 50 వేలు మంజూరు



**నేటి సాక్షి నారాయణపేట ఆగస్టు 25 :** నారాయణపేట నియోజకవర్గం లోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ప్రభుత్వ కస్తూర్బా గురుకుల పాఠశాలలో మంచినీటి వాటర్ ప్లాంట్ ను నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వాటర్ ట్యాంక్ కు రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అంతకుముందు విద్యార్థులు పేట ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పేట ఎమ్మెల్యే కు శాలువలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పసుపుల గ్రామంలో వర్షాలకు ప్రాథమిక పాఠశాల సమస్యను పరిష్కరించాలని పేట ఎమ్మెల్యేకు గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్ల కృష్ణయ్య, మండల అధ్యక్షులు వీరన్న, మధుసూదన్ రెడ్డి లింగం గౌడ్, పసుపుల మాజీ ఎంపీటీసీ జయమ్మ, మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, నాయకులు రామకృష్ణారెడ్డి, దళిత సంఘం నాయకులు చెన్నయ్య, యూత్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు, రామకృష్ణ, గోవర్ధన్ పసుపుల మాజీ సర్పంచ్ రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులకి ఏర్పాట్లు



**నేటి సాక్షి :** పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం భీమవరం పట్టణం లో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఆరాధ్యదైవం.. శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు దేవస్థానం లో విశేష మహిమాన్వితమైన అశ్వత్థ గణపతి సన్నిధిలో గణపతి నవరాత్రులు వైభవంగా జరపడానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.. విద్యుత్ అలంకరణ, పందిరి నిర్మాణములు.. మరికొన్ని గంటలలో పూర్తి. కానున్నాయి.. విద్యలకు ఆద్యుడైన గణపతిని పర్యావరణ హితమైన గురు సంఖ్యకు ప్రతీక గా ఉండే 5 సంఖ్యకు సంబంధించి 50 అంగుళాలు మట్టి వినాయకుణ్ణి భాద్రపద శుద్ధ చవితి ఆగస్టు 27 వ తారీఖు బుధవారం ఉదయం 7-30 కి ప్రతిష్టాపన చేసి. సెప్టెంబర్ 6 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిమజ్జనం యాత్ర ప్రారంభం చేయడానికి నిర్ణయించారు.. ఈ సందర్భంగా అశ్వత్థ వృక్షం హృదయాకారం లో ఆకులు కలిగి సమస్త జీవజాలానికి మంచి గాలిని ప్రసాదిస్తుంది అని, ఈ చెట్టు చెక్కతో హోమాలలో ఉపయోగించే పాత్రలు, తయారు చేస్తారని, ఈ చెట్టు కొమ్మలు, వేర్లు. హోమం సమిధలు గా ఉపయోగిస్తారు అని, అంతేకాక గాలి లేనపుడు కూడా ఈ చెట్టు ఆకులు కదులుతాయి అని.. కాబట్టే అంత విశేషమైన అశ్వత్త వృక్షం నీడలో వేంచేసి ఉన్న మహా గణపతి వద్ద అందరికి శుభం కలగాలని వినాయక నవరాత్రులు సంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహిస్తున్నాము కాబట్టి వినాయకుణ్ణి దర్శనం చేసుకొని సర్వ శుభాలు పొందాలి అని దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ తెలిపారు. ఉత్సవాలు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వహించాడానికి అందరి సహకారం తో ఏర్పాటు చేస్తున్నామని దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు

# ప్రజలు ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి

- మేడిపల్లిలో పోలీసుల చైతన్య వేదిక
- డ్రగ్స్‌కి దూరంగా.. సైబర్ మోసాలకు లొంగకండి.. లి అంధవిశ్వాసాలను తుడిచిపెట్టేయండి



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పోలీసులు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నేర నిర్మూలన యజ్ఞం మొదలుపెట్టారు. నేరాలను అరికట్టడమే కాకుండా సమాజాన్ని సురక్షితంగా మార్చే లక్ష్యంతో కోరుట్ల సర్కిల్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక చైతన్య కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం రాత్రి మేడిపల్లి ఊరంతా ఒకే వేదికగా మారింది. చిన్నారుల నుండి పెద్దల దాకా వందలాది మంది ప్రజలు హాజరై ఆసక్తిగా వీక్షించారు. పోలీసులు, కళాబృందం పాటలు, నాటికలతో చైతన్యాన్ని నింపగా, అధికారులు ప్రత్యక్ష ప్రసంగాలతో కీలక అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు.

### సైబర్ నేరాలపై జాగ్రత్తలు

'ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు అత్యంత ప్రమాదకరంగా మారాయి. అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, అనుమానాస్పద లింకులు, బ్యాంక్ 'ఓటిపి'లు ఎప్పటికీ పంచుకోవద్దు. ఎవరి మాటలకూ మోసపోవద్దు. జాగ్రత్తగా ఉంటేనే ఆస్తి, జీవనం రక్షితం అవుతాయ'ని అధికారులు హెచ్చరించారు.

### డ్రగ్స్ భవిష్యత్తు నాశనం చేస్తాయి

యువతను లక్ష్యం చేసుకుని డ్రగ్స్ మాఫియాలు పన్నాగాలు పన్నుతున్నాయని, ఒకసారి అలవాటు పడితే జీవితమే అంధకారమవుతుందని పోలీసులు తెలిపారు. 'మాదకద్రవ్యాలు వాడడం, విక్రయించడం, రవాణా చేయడం నేరమే. ఎన్‌డిపిఎస్ చట్టం కింద కఠిన శిక్షలు తప్పవు. డ్రగ్స్‌కి పూర్తిగా దూరంగా ఉంటేనే భవిష్యత్తు సురక్షితం అవుతుంద'ని స్పష్టం చేశారు.

### అంధవిశ్వాసాలు సమాజాన్ని వెనక్కి నెడతాయి

ప్రజల్లో ఇంకా ఉన్న మూఢనమ్మకాలు, మంత్రాలు, మాంత్రికాలు, తప్పుడు ఆచారాలు సమాజ పురోగతికి అడ్డంకులని అధికారులు తెలిపారు. 'ఇలాంటి అంధవిశ్వాసాల వల్ల ఎన్నో ప్రాణాలు బలవుతాయి. శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడం తప్పనిసర'ని ప్రజలకు చైతన్యం కల్పించారు.

### ఆకట్టుకున్న కళాబృందం

పోలీస్ కళాబృందం ప్రదర్శించిన పాటలు, నాటికలు కార్యక్రమానికి ప్రాణం పోశాయి. డ్రగ్స్, సైబర్ నేరాలు, అంధవిశ్వాసాలపై రూపొందించిన ప్రదర్శనలు ప్రజలలో ఆలోచన రేకెత్తించాయి. చప్పట్లతో గ్రామస్థులు స్పందించారు.

### ప్రజలే భాగస్వామ్యం కావాలి

'పోలీసులకే అన్నీ సాధ్యం కాదు. ప్రజల సహకారం ఉంటేనే గ్రామాలు, పట్టణాలు నేర రహితంగా మారుతాయి. మీ భద్రత మీ చేతుల్లోనే ఉంద'ని అధికారులు పిలుపునిచ్చారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువత పోలీసులు చేపడుతున్న ఈ ప్రయత్నాన్ని అభినందించారు. నేర రహిత సమాజ నిర్మాణం కోసం ఇలాంటి చైతన్య వేదికలు తరచూ కావాలి అని వారు అభిప్రాయపడ్డారు.

# చిరు ఉద్యోగులకు కిచ్చెన్న భరోసా

- చిరు ఉద్యోగుల గోడును ఆలకించిన కేఎల్ఆర్
- ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు కిచ్చెన్న భరోసా



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 25:) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డిని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులు కలిసి తమ సమస్యలు వివరించారు. గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా,ఉద్యోగాల నుండి తొలగిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారని వారు గోడు వెళ్లబోసుకున్నారు.వెంటనే స్పందించిన కిచ్చెన్న మున్సిపల్ కమిషనర్ నాగమణితో ఫోన్‌లో మాట్లాడి, మహిళా ఉద్యోగులకు జీతాలు చెల్లించడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ విధానంలో సంవత్సరాలుగా సేవలందిస్తున్న చిరు ఉద్యోగులను తొలగించకుండా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు



పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి

**నేటిసాక్షి,నారాయణపేట, ఆగస్టు 25 :** కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేయాలని ఆమె అధికారులను కోరారు. మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్లపై మండల సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, మరికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరిష్ కుమార్, పసుపుల మాజీ ఎంపీటీసీ జయమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు లింగం గౌడ్, రవి గౌడ్, గోవిందు, మాజీ సర్పంచ్ రాజు, నర్సింలు మరికల్ మండల తాసిల్దార్ రామకోటి, మరికల్ మండల ఎంపీడీవో కొండన్న, మరికల్ మండలం విద్యాశాఖ అధికారిముల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినాయక చవితి వేడుకలు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురుకుప్పం:** మండలంలోని డా. వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినాయక చవితి వేడుకలను బోటనీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోటనీ అధ్యాపకబృందంచే డా. ఎల్.ఎమ్.డి. భక్షు, డా. సి. అరుణ పర్యవేక్షణలో విద్యార్థులు పత్రి పూజలో ఉపయోగించే ఔషధ మొక్కల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. విద్యార్థులు వివిధ ఆకుల ఔషధ గుణాలను వివరించి, భారతీయ సంస్కృతిలోని వైజ్ఞానికతను ప్రతిపాదించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. అన్నపూర్ణ శారద మాట్లాడుతూ, "ఇలాంటి భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలు పర్యావరణ రక్షణతోపాటు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. బి.ఎల్.పి. లత, ఐక్యూ ఏసీ సమన్వయకర్త డా. పి. వెంకటేశు, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా పాల్గొని, పత్రి పూజలో ఉపయోగించే ఆకుల ఔషధ



ప్రాముఖ్యత గురించి డిగ్రీ విద్యార్థుల నుండి అవగాహన పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో భారతీయ సంప్రదాయాలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, పర్యావరణ సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేసింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
26 ఆగస్టు 2025



# మరికల్లో ఎరువుల దుకాణం ప్రారంభం

## నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 25 :** నారాయణపేట నియోజకవర్గం లోని మరికల్ మండల కేంద్రంలో ఎరువుల దుకాణాన్ని పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. సోమవారం మరికల్ మండల కేంద్రంలోని మహబూబ్నగర్ వెళ్లే రహదారిలో ధరణి ఫర్టిలైజర్ సీడ్స్ ఎరువుల దుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా పేట ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎరువులు సీడ్స్ పలు విత్తనాలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం దుకాణాలను ప్రారంభించడం జరుగుతుందని ఆమె వివరించారు. రైతులకు అందుబాటులో ఉండేందుకే ఫర్టిలైజర్ దుకాణాలను అదనంగా ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం నియోజకవర్గ ఎమ్మెల్యేకు శాలువలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, ధరణి ఫర్టిలైజర్ ఎరువుల యజమాని రమేష్ రెడ్డి, పాపిరెడ్డి నాగిరెడ్డి తిరుపతిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు దళిత సంఘం మండలం నాయకులు చెన్నయ్య, మరికల్ మండల యూత్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు, రాఘవేంద్ర ఎల్ రాములు,రామకృష్ణ, బొంత మొగులయ్య, గోవర్ధన్, పొడవు సత్యనారాయణ, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నల్ల చెరువును వెంటనే అందుబాటులోకి తేవాలి

- అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 25 :** ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని కొలనును వెంటనే అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కొలనును శుభ్రం చేయడంతో పాటు కొత్త నీటితో నింపాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా సౌకర్యాలను కల్పించాలన్నారు. సోమవారం ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి కొలనును సందర్శించి చేపట్టాల్సిన పనులను గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల్లా గౌడ్ ఏఈ రాజ్ కుమార్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ట్రాఫిక్ సి ఐ నాగరాజు శానిటేషన్ డి ఈ చందన ఈగ ఆంజనేయులు ముదిరాజ్, తెల్కల మెహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ సల్లా ప్రభాకర్ రెడ్డి తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,జనగాం రామకృష్ణ, బుసం రఘనాథ్ రెడ్డి,గొరిగే మహేష్, మంద మురళీకృష్ణ రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, అల్వాలా భాస్కర్, వర్కల మధన్ గౌడ్,తోకట రాజు, బకారం అరుణ్, కాటేపల్లి విజయ్ గుప్తా, సతీష్ గౌడ్, నాగూర్ బాషా, చింతకింది శ్రీనివాస్, మల్లికార్జున, ప్రశాంత్ రెడ్డి,బట్కర్ కుమార్, రంగుల శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన రేషన్ డీలర్లు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ )** :గొల్లపల్లి మండల ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన రేషన్ డీలర్లు రాష్ట్ర రేషన్ కార్డు డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు కమిషన్ రానున్నది అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నాము డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయగలరని మనవి పై విషయాన్ని పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర 17. 200 మంది రేషన్ డీలర్లు కలరు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ మే నెల వారి బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఆ తర్వాత 2025 జూన్ జూలై మరియు ఆగస్టు మూడు నెలల బియ్యము ప్రజలకు ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగింది ప్రభుత్వం గత ఆరు నెలలుగా రేషన్ కార్డు డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు. ఏ నెల కమిషన్ ఆన్లైన్లోనే డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్లమైన మేము ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అప్పుల పాలవుతున్నాము.కావున మా యందు దయ తలంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రేషన్ కార్డు డీలర్లకు ఇచ్చే కమిషన్ వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలోనే రాష్ట్ర ప్రభుత్వ కలసి హాలో డీలర్లకు కమిషన్ ఒకేసారి వారి వారి ఖాతాల్లో జమ చేయవలసిందిగా మా యొక్క మనవి. ఈకార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు నర్సాపురం రవీందర్, కార్యదర్శి విజయ్, రేషన్ డీలర్ బుర్ర ఆంజనేయులు, పెద్ది సాంబయ్య, మల్లారెడ్డి, గంగయ్య, రమేష్, గంగాధర్, గజంగి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్మార్ట్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ

- నూతన స్మార్ట్ కార్డులను 626 మందికి ఏ.టీ.ఎం తరహాలోని స్మార్ట్ లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** పాకాల మండలం పాకాల పంచాయతీ గుట్టకిందఇండ్లలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏ.టీ.ఎం తరహాలోని నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు . పాకాల మండలంలోని 41 రేషన్ షాపులకు 15693 స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ స్మార్ట్ కార్డు ను స్కాన్ చేస్తేకార్డుదారుని ఎన్ని కేజీలు బియ్యం, కుటుంబ సభ్యులు వివరాలు చూపిస్తుంది అని తెలిపిన ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులను మంత్రి నాదెండ్ల మనోహర్ తీసుకువచ్చారన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో కార్డుదారులు రేషన్ తీసుకోవాలంటే ఎండియు వాహనం ఒక చోట పెడితే అక్కడికి వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి. గతంలో కార్డుదారులకు 1వ తేదీ నుండి 15 తేదీ వరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి..... కానీ 3,4 రోజులలో పూర్తిగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వైనం. కొంత మంది కార్డుదారులకు ఎండియు వాహనం అందుబాటులో లేక నిత్యవసర సరుకులు తీసుకోలేని పరిస్థితి. కొన్ని చోట్ల కార్డుదారుల చేత వెలి ముద్ర తీసుకొని నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్టు చూపించిన ఎండియు వాహనదారులు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఎండియు వాహనాల ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యంను అక్రమ రవాణా చేసి మిల్లర్లకు దోచిపెట్టిన వైనాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,పౌరసరపాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులుతో పాటు పాత పద్ధతిని అమలు చేయాలని రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎండియు వాహనాలను తొలగించిన రోజు నుండి ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు 15 రోజులు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే తెలిపారు గతంలో రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీలో ప్రభుత్వ పెద్దలు ఫోటోలు ముద్రించి కార్డులు ఇచ్చేవారు.... వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానంలో రాజ ముద్రతో కూడిన నూతన క్యూ ఆర్ కోడ్ ద్వారా రేషన్ కార్డులను తిరుపతి జిల్లా వ్యాప్తంగా సుమారు 5 లక్షల 80 వేల 120 రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం పంపిణీ చేయడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని గారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రేషన్ డీలర్లు,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 130 దరఖాస్తులు

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.



**నేటి సాక్షి వికారాబాద్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్ ట్రైనీ కలెక్టర్ హార్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల నడుమ టిడిపి నేత జె డి జగన్ జన్మదిన వేడుకలు




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం గ్రామానికి చెందిన టిడిపి యువ నేత, మృదు స్వభావి, స్నేహశీలి అందరివాడు ఉమ్మడి చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు జె డి జగన్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు తిరుపతి పూతలపట్టు నాయుడు పేట జాతీయ రహదారి వద్ద ఉన్న దేవతా రెస్టారెంట్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు, అభిమానులు భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తూ , అందరి మన్ననలు పొందారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రసంశలు అందు కుంటున్నారని కొనియాడారు ఎన్ని ఆటంకాలు ఎదురైనా చిరునవ్వుతో స్పందిస్తూ, ఆపాయ్యతను పంచుతూ ఉన్నంతలో నలుగురికి సాయం చేయాలన్న జె డి జగన్ తపన ఆయనను గొప్ప నాయకుడిని చేసిందన్నారు. పదవులు కోసం పరుగులు పెట్టడం కాదు... ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం నిజమైన నాయకుడికి ఉండే లక్షణం అని బలంగా నమ్మే వ్యక్తి జగన్ నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి నిస్వార్థంగా పనిచేస్తున్న ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా తిరుపతి రుయిఆస్పత్రి లో రోగులకు అన్నదానం చేశారు ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి టిడిపి సీనియర్ నాయకులు చిన్నబాబు, సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, నాయకులు రావిళ్ళ గిరిబాబు,జయచంద్ర నాయుడు, మధుసూదన్ రెడ్డి,మోహన్ మురళి, చిరంజీవి, చాణక్య ప్రతాప్, రవి ప్రసాద్, వెంకట ప్రసాద్, సోము రాయలు, భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కమలాపూర్ లో నిర్వహించిన జాబ్ మేళా కు విశేష స్పందన

## 70 మంది ఉద్యోగాలకు ఎంపిక



**నేటి సాక్షి రిపోటర్ హుజురాబాద్ నియోజకవర్గం:** కమలాపూర్ మండల కేంద్రంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ స్వగృహంలో పలు ప్రైవేట్ సంస్థలతో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కమలాపూర్ మండలం సహా పలు గ్రామాల నుంచి 250 మంది నిరుద్యోగులు జాబ్ మేళాలో నిర్వహించిన ఇంటర్వ్యూకు హాజరయ్యారు. 5 ప్రైవేట్ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలో 160 మంది షాట్ లిస్ట్ తీశారు. 70 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. వీరు వెంటనే ఉద్యోగంలో జాయిన్ అవుతారు. మిగిలిన 90 మంది కి శిక్షణ ఇచ్చిన అనంతరం ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సంస్థల ప్రతినిధులు తెలిపారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# హోరాహోరీగా కబడ్డీ పోటీలు

- ఆద్యంతం.. ఉత్సాహభరితం
- రెండోరోజూ హోరాహోరీగా కబడ్డీ పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి:** అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు రెండవ రోజు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. ఎస్వీయూలోని తారకరామా స్టేడియం, ఎస్వీ స్కూల్ క్యాంపస్, ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన వివిధ క్రీడాపోటీలను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు సోమవారం పర్యవేక్షించారు. తొలుత తిరుపతి ఎస్వీ స్కూల్ క్యాంపస్‌లో జరిగిన ఆర్చరీ పోటీల్లో 4జోన్లు నుంచి 89మంది మెన్ అండ్ ఉమెన్ ఆర్చర్‌లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కాంపౌండ్, రికర్వ్, ఇండియన్ రౌండ్ విభాగాల్లో జరిగిన పోటీలను శాప్ డైరెక్టర్లతో కలిసి శాప్ ఛైర్మన్ పర్యవేక్షించారు. అలాగే ఎస్వీయూ తారకరామా స్టేడియంలో రెండవ రోజు జరిగిన అథ్లెటిక్స్ పోటీలను వీక్షించారు. ఈ పోటీల్లో 4 జోన్ల నుంచి 80మంది మెన్ అండ్ ఉమెన్ అథ్లెట్ లు పాల్గొన్నారు. 100 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, లాంగ్ జంప్, షాట్‌పుట్ ఈవెంట్‌లో అథ్లెట్ లు తమదైన శైలిలో ప్రతిభ కనబరిచారు.

### రసవత్తరంగా బాక్సింగ్ పోటీలు..

ఎస్వీయూలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఇండోర్ హాలులో బాక్సింగ్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. శాప్ ఛైర్మన్ నాయుడు గారి అధ్యక్షతన ప్రారంభించిన బాక్సింగ్ పోటీలను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ గారు, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి గారు, యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహ యాదవ్ గారు, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ గారు ముఖ్య అతిధులుగా పాల్గొని బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు. మెన్ బాక్సింగ్ లో 42మంది, ఉమెన్ బాక్సింగ్ లో 39 మంది పాల్గొని పంచ్ లతో విరుచుకుపడ్డారు. అనంతరం వెయిట్ కేటగిరీలో గెలుపొందిన బాక్సర్ లకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

### ఆకట్టుకున్న కబడ్డీ, వాలీబాల్, ఆర్చరీ పోటీలు

ఎస్వీ క్యాంపస్ స్కూల్ గ్రౌండులో వాలీబాల్ పోటీలు, ఆర్చరీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. అలాగే శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో కబడ్డీ పోటీలు ఆద్యంతం అద్భుతంగా జరిగాయి. శాప్ ఛైర్మన్ రవినాయుడు , జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ , టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి , యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహ యాదవ్ , టీడీపీ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ పాల్గొని జోన్-3 మరియు జోన్-2 టీముల మధ్య వాలీబాల్ మ్యాచ్, జోన్-1 మరియు జోన్-2 పురుషుల టీమ్ ల మధ్య కబడ్డీ మ్యాచును ప్రారంభించారు. ఈ పోటీలకు ముందు ఆర్చరీ పోటీలను పర్యవేక్షించడంతోపాటు యారో విడిచిపెట్టి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు రవీంద్రనాథ్ , సంతోష్ కుమార్ , రజినీ పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి

**బిఆర్ఎస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్.**



**నేటి సాక్షి వికారాబాద్/ బంటారం :** వికారాబాద్ జిల్లా బంట్వారం మండల రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికార యంత్రాంగం రైతుల బాధను గుర్తించి వెంటనే యూరియా అదుబాటులోకి తేవాలని, బిఆర్ఎస్ పార్టీ బంట్వారం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు, వర్షాకాలం ప్రారంభంలోనే మండల రైతులకు సరిపడా యూరియా అందుబాటులో పెట్టడంలో బంట్వారం ప్రాథమిక వ్యవసాయ సంఘం అధికార యంత్రాంగం విఫలమైందని దాని ఫలితంగానే ఈరోజు మండల రైతులు యూరియా కోసం ఎదురుచూస్తూ ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాలు పడి పంటలు పాడవుతున్న పరిస్థితులు రైతంగాన్ని భయందోళనకు గురిచెందుతున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో యూరియా కొరత ఏర్పడకుండా ఫిబ్రవరి మాసంలోనే యూరియా డంపింగ్ యార్డులలో నిల్వ ఉంచి రైతులకు సకాలంలో యూరియా అందించడం జరిగేదని గుర్తు చేశారు, మండలంలో సాగుభూమి ఎంత ఉంది ఎంత యూరియా అందుబాటులో పెట్టాలో ముందస్తు చర్యలు లేనందునే ఈరోజు రైతులు అవస్థలు పడుతున్నారని అధికార యంత్రాంగం ఇప్పటికైనా చాకచెక్యంగా వ్యవహరించి వెంటనే రైతులకు సరిపడా యూరియాను బంట్వారం మండలం కేంద్రంలో అందుబాటులో ఉంచాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ధన్వాడలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి,నారాయణపేట ఆగస్టు 25 :** నారాయణపేట నియోజకవర్గం లోని ధన్వాడ మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యల విషయం తెలుసుకొని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు.తక్షణ చర్యల కింద హాస్టల్ భవనం మరమ్మతులు చేయాలనీ,నూతన భవనం నిర్మాణం కోసం అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నాయకులు మాధవరెడ్డి, శివకుమార్,పలు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగర సంకీర్తన పూర్తి చేసిన శ్రీ రామాంజనేయ భజన మండలి



**నేటి సాక్షి, ఆత్మకూర్ :** హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ రామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చేసే కార్యక్రమంలో భాగంగా పత్తిపాక గ్రామంలో వీధి వీధుల్లో శ్రావణమాసం లో ఉదయం భక్తి గీతాలు మరియు నగర సంకీర్తన కార్యక్రమాలు చేయడం జరిగిందని అదేవిధంగా శ్రావణమాసం పూర్తయిన సందర్భంగా గ్రామంలో ప్రసాద వితరణ ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగిందని శ్రీ రామదాసు భజన మండలి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాందాడి రాజు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మాన్యశ్రీ సిద్దేశ్వర స్వామి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆదేశానుసారం శ్రావణమాసంలో గ్రామంలో వీధి వీధినా భక్తి గీతాలు, నగర సంకీర్తన గ్రామ భజన మండలి తరఫున చేయడం చాలా సంతోషకరమని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు భజన మండలి మండల కార్యదర్శి తడక సదానందం, పత్తిపాక భజన మండలి సభ్యులు తుడుం కుమారస్వామి, గజ్జి మహేందర్, తడక రవి, కుసుమ రమేష్,పింగిలి సాంబ రెడ్డి, నాముతభాజి శ్రీధర్, నాలిక శంకర్, వైద్యుల ప్రభాకర్ రెడ్డి, వైద్యుల రామ్ రెడ్డి, మరియు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలు నిర్వహించు కమిటీలకు అవగాహన



**ధర్మపురి సిఐ ఏ.రామ్ నర్సింహారెడ్డి**

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం రెడ్డి సంఘం భవనంలో రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించు కమిటీలకు అవగాహన కల్పించిన ధర్మపురి సిఐ ఏ.రామ్ నర్సింహారెడ్డి.జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులకు ,గొల్లపల్లిలో గల రెడ్డి సంఘం భవనంలో గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి అవగాహన సదస్సును ఏర్పాటు చేయగా, ఈ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా వచ్చిన ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాల వద్ద తీసుకునే పలు జాగ్రత్తల గురించి, సూచనలు, సలహాలను ఇచ్చినారు. ముఖ్యంగా మండపాల వద్ద కరెంటు స్తంభాలు, కరెంటు తీగలతో జాగ్రత్త ఉండాలని తెలియ జేసినారు. గణేష్ నిమజ్జనం సమయంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని మండ పనిర్వాకులకు తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాలను అందరూ ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని తెలియజేశారు. ఇట్టి సందర్భంగా ఎస్ఐ కృష్ణసాగర్ మాట్లాడుతూ మండపం నిర్వాహకులు మరియు భక్తులు, పోలీస్ వారికి మరియు విద్యుత్తు సిబ్బందికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ధర్మపురి సిఐ, రామ్ నర్సింహా రెడ్డి గొల్లపల్లి ఎస్ఐ కృష్ణసాగర్ రెడ్డి మరియు విద్యుత్ ఏఈ,గొల్లపల్లి మండల కేంద్రంలో గల పలు గ్రామాల నుంచి సుమారు 120 మంది మండప నిర్వాహకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి అవాంచకాలు జరగకుండా రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేదలకు అందిస్తున్న 6 వందల స్క్వేర్ ఫీట్లు లోపు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది ఇందుకుగాను లబ్ధిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు సంతోషం వ్యక్తం చేస్తూ జోరుగా నిర్మాణం చేపడుతున్నారు ముగ్గు పోసిన నాటినుండి బేస్మెంట్ కట్టే వరకు ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అనంతరం మళ్లీ గోడల దశలో లక్ష రూపాయలు అనంతరం స్లాబ్ దశలో రెండు లక్షలు ప్లాస్టర్ కు లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చెప్పడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ముగ్గు పోయడం జరిగింది గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకున్నదని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో. గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ సంతోష్,వైస్ చైర్మన్ రాజిరెడ్డి,గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి నక్క మహేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వుటూరి. అనూష-సతీష్ ,రాజేశ్వర్ రావు, రామ్మోహన్ రెడ్డి,స్వామి, లింగారెడ్డి, దేవేందర్ గౌడ్, యే-సుమణి, నెరేళ్ల లత మరియు కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు..

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్.**



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 25 :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారులి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 పిర్యాదులు రావడం జరిగింది అవి: 1- %ంఎ్షర్%, 1-పోక్సో కేసు సంబంచినది, 1- డబ్బులకు సంబంధించినది పిర్యాదు, 1- హెరాస్మెంట్, 4- భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు,2- ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా %ఖీ×=% నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి గారు తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
26 ఆగస్టు 2025


# అనంతగిరి పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

- రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు .



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కు మంత్రి చేరుకున్నందున జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు అనంతగిరి హరిత రిసార్ట్స్, అనంతగిరి వ్యూ టవర్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హరిత హోటల్ ను పైలెట్ ప్రాజెక్ట్ క్రింద పరిగణిస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు అప్పగించినట్లు తెలిపారు. ప్రైవేట్ రిసార్ట్స్ అందించే సౌకర్యాలకు ఏమాత్రం తగ్గకుండా హరిత హోటల్ ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే టూరిస్టులకు సౌకర్యం కల్పించాలని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని , హ్యాండ్ ఓవర్ చేసి వచ్చే టూరిస్ట్ లకు మంచి ఆహారం, అత్యాదునిక సౌకర్యాలను కల్పించాలని ,యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా హరిత హోటల్ ను అప్పగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి ద్వారా వికారాబాద్ పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం తో పాటు, ప్రభుత్వానికి ఆదాయము చేకూర్చే విధంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని, హరితహోటల్ ను అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. పర్యాటక దృష్టిలో వికారాబాద్‌కి ఉన్న ప్రత్యేకతను ఉపయోగించుకొని, అనంతగిరి పర్వతాల అందాలు, హరిత రిసార్ట్స్ సౌకర్యాలు, వ్యూ టవర్ కు ఆకర్షితులవుతారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,టూరిజం ఈ డి ఉపేందర్ రెడ్డి, డి ఇ హనుమంత్ రెడ్డి, కాంట్రాక్టర్ ప్రసాద్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్టిలరీని తనిఖీ చేసిన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కంకల్ గ్రామంలో బృందావనం స్పిరిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిస్టిలరీస్ ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారము తనిఖీ చేశారు. హోల్డింగ్ ట్యాంక్స్, బ్లెండింగ్ యూనిట్, బాటిల్ ఫిల్లింగ్, సీసీ కెమెరాలు లు కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం ను క్షుణ్ణంగా పరిశీలించారు. మద్యం తయారీ, ఉత్పత్తి, సరఫరా, లేబ్లింగ్, మద్యం తయారీకి చెందిన ముడి సరుకు, ఇతర సాంకేతికపరమైన తదితర అంశాలపై పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మద్యం తయారీ, విక్రయాల్లో ప్రభుత్వ నియమావళిని కచ్చితంగా పాటించాలని, పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కంపెనీ యాజమాన్యానికి ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ..నిబంధనలకు అనుగుణంగా మద్యం తయ్యారీ చేస్తున్నరా లేదా అనే విషయాలు ఆరా తీసేందుకే కంపెనీలో ఆకస్మిక తనిఖీలు చేశామని రికార్డులు కూడా పరిశీలించామని అన్నారు. డిస్టిలరీలు, బేవరేజ్ లో లిక్కర్ తయారీకి ముడి సరుకు దగ్గర నుంచి బాటిల్ బయట వచ్చే వరకు అబ్కారీ శాఖ అధికారుల పర్యవేక్షణ ఎలా ఉంది? మద్యాన్ని భర్తీ చేసే క్రమంలో లేబ్లింగ్ ఎలా చేస్తున్నారు? ముడి సరుకు, ఉత్పత్తి అవుతున్న మద్యం, అక్కడ నుంచి డిపోలకు సరఫరా అవుతున్న లిక్కర్ రికార్డులను పరిశీలించినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, అసిస్టెంట్ కమీషనర్ డి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్-కోరుట్ల'గా కొత్త ప్రెస్ క్లబ్ అవతరణ

- 'మన ప్రెస్ క్లబ్-మా ప్రెస్ క్లబ్'ల విలీనం
- పాత్రికేయుల ఐక్యత కోసమే రెండు ప్రెస్ క్లబ్ ల 'మిక్సింగ్'
- సహచర ప్రెస్ మిత్రుల సమస్యల పరిష్కారానికి ఒకే వేదికగా ఏర్పాటు











**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** 'రెండోడితో కొట్లాడితే..మూడోడు లాభపడ్డాటన్న..' చందంగా కోరుట్లలో 'ప్రెస్ క్లబ్'లు అవసరానికి మించి ఏర్పడడంతో జనాల్లోకి తప్పుడు సంకేతాలు వెళు తున్నాయి. దీంట్లో పాత్రికేయుల మధ్యన 'చీలికలు..పీలికలు' చేస్తూ 'కొందరు' లేనిపోని అభాండాలు వేస్తూ విచ్ఛిన్నానికి కుట్రలు పన్నుతున్నారు.

### పరోక్షంగా దెబ్బకొడుతూ

'వ్యక్తిగత' ప్రయోజనాల కోసం 'సామాజికంగా' ఐక్యతను చిల్లంకల్లం చేస్తున్నారు. జనాల్లో.. రాజకీయవర్గాల్లో.. అధికారవర్గాల్లో 'కేటగిరులు'గా విభజించి పాలిస్తున్నారు. 'చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్న' చందంగా తయారైంది 'కోరుట్ల విలేఖరుల' పరిస్థితి.! ప్రతీ 'ఇద్దరి మధ్యా' ఐక్యత కుదరకుండా 'దెప్పిపొడుపులు'.. సమాచారం 'రాకుండా ఆపడం'.. ఎవరైనా 'మంచి కథనం' రాస్తే..అవతలివారికి 'ఈ-కొందరు' పనిగట్టుకుని దుష్ప్రచారం చేయడం..' రాసినోడి-పీకకు చుట్టుకునే'లా సమస్యాత్మకంగా మార్చడం ఇటీవల మరీ ఎక్కువైంది. ఇదిలా ఉంటే.. రాజకీయంగా కూడా 'చాలా మంది రిపోర్టర్'లను చిన్నచూపు చూడడం.. అధికారుల్లోనూ..అదే వైఖరిని కొనసాగించడం..'ఆ-కొందరుంటే' చాలూ అని పరోక్షంగా చెప్పడం.. ఐక్యంగా ఉన్న వారి మధ్య 'గుర్తు తెలియని' వారు 'చిచ్చు' పుట్టించడం వంటివి చేస్తూ సొసైటీలో 'చులకనభావం' ఏర్పడేలా సృష్టిస్తున్నారు. దీంతో 'మనోభావాలు' దెబ్బతిన్న పాత్రికేయులంతా సంఘటితమయ్యారు. కోరుట్లలో నిన్నటి వరకు కొనసాగిన 'మన ప్రెస్ క్లబ్ - మా ప్రెస్ క్లబ్'లను విలీనం చేసేందుకు సంయుక్తంగా అంగీకరించారు. దీంతో కోరుట్లలో పాత్రికేయ చరిత్రలో కొత్త అధ్యాయం ఆరంభమైంది. వేర్వేరు భావజాలాలతో నడిచిన రెండు పాత్రికేయ సంఘాలు కలిసికట్టుగా ముందుకు సాగాలని నిశ్చయించి 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' పేరిట ఏకం కావడం స్ఫూర్తిదాయకంగానిలించింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, ప్రజా ప్రయోజనాల సాధన ప్రధాన లక్ష్యాలుగా కొత్త కమిటీ బాధ్యతలు చేపట్టింది.

### ఇదే 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్-కోరుట్ల' నూతన కమిటీ

సోమవారం జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా చిలువేరి లక్ష్మీ రాజం, అధ్యక్షుడిగా ఉరుమడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పెడిమల్ల రాజు, కోశాధికారిగా తీగల శోభన్ రావులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం.డి. ముక్రమ్, వనతడుపుల నాగరాజు, సహాయక కార్యదర్శులుగా షేక్ రహీం, సైదు గంగాధర్, ప్రచార కార్యదర్శిగా కత్తిరాజ్ శంకర్ లకు బాధ్యతలు అప్పగించారు.

### ఐక్యతే మన బలం.!

'ఐక్యతే శక్తి.. కలమే ఆయుధం.. ప్రజాస్వరం గెలవాలంటే జర్నలిస్టులు ఒకే తాటిపై నడవాలని సీనియర్ పాత్రికేయులు రాధారపు నర్సయ్య, అలీ నవాబ్, పేట భాస్కర్, అల్లె రాము'లు ఆకాంక్షించారు.

# ఘనంగా బిజెపి నాయకులు వర్కల రాజేందర్ జన్మదిన వేడుకలు,



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 24 :** బిజెపి సీనియర్ నాయకులు వర్కుల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ యన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి ఆశీస్సులు అందజేశారు ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ వస్తావని ముందు ముందు ఎన్నో పదవులు అలంకరించి భారతీయ జనతా పార్టీలో మంచి పేరు సంపాదించుకోవాలని అన్నారు.

# క్రీడల్లో పాల్గొన్న పేట ఎమ్మెల్యే....



**నేటి సాక్షి, నారాయణపేట,ఆగస్టు 25 :** నారాయణపేట వర్గంలోని ధన్వాడ మండల కేంద్రంలో ప్రభుత్వ కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థినీలతో సోమవారం నిర్వహించిన పలు క్రీడలలో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి హాజరయ్యారు. అనంతరం విద్యార్థులతో కోకో క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి మాట్లాడుతూ పిల్లలతో కలిసి నవ్వుతూ ఆడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి, గాజుల శివకుమార్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**






**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంజూరైన పనులు వేగవంతం చేయండి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి పనిలోనూ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. గిరిజన గ్రామాలు, తండాలకు అవసరమైన సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ సెంటర్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, వాటర్ ట్యాంకులు వంటి మౌలిక వసతులను గుర్తించి అంచనాలను సిద్ధం చేయాలని సూచించారు. సమీక్షలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, డిపిఒ మదన్, పి.ఆర్. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్ష్మన్ రావు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.